

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు 13


### మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం...

# సమాజం సంతోషంగా ఉంటాయి






## సీఎం రేవంత్‌రెడ్డి

శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించ డానికి ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్ చాలా గొప్ప కార్యక్రమమని కొనియాడారు. మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. పింక్ పవర్ రన్ -2024 కార్యక్రమం సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కే, 10కే రన్ లో గెలుపొందిన వారికి సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో

### పేదల దగ్గరికి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు

# నన్ను దాటాలి

## ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హైడ్రా కూల్చివేతలలో భాగంగా ఇటీవల అధికారులు పలు కాలనీలలో మార్కింగ్లు చేసిన నేపథ్యంలో చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.అనంతరం కాలనీవాసులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన,మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.మీ ఇంటికి నేను భరోసా ఇస్తున్నానని వారికి తెలియజేశారు.బుల్డోజర్లు రావాలంటే నన్ను దాటాలి అని సుధీర్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజాలరా మీకు అండగా బిఆర్ఎస్ ఉంది

- మాజీ మంత్రి హరీష్ రావు
- మీ ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- మీ ఆయుధం మేమవుతాం పేదలకు ఆయుధంగా మారబోతోంది
- మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజాలరా మీకు అండగా ఉంది.. మీ ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం.. మీ ఆయుధం మేమవుతాం. పేద లకు ఆయుధంగా బిఆర్ఎస్ పార్టీ మారబోతోంది అని మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలతో మిగతా 2లో

### ఉపాధ్యాయుల సేవలు

# ఎన్నటీకి మరవలేనివి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..ఉపాధ్యాయుల సేవలు ఎన్నటీకి మరవలేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అదివారం శివసాయిగార్డెన్ లో ప్రధానోపాధ్యాయుడు పోలీస్ రంగారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ ప్రధానోపాద్యాయునిగా సేవలు అందించి ఎంతో మంది విధ్యార్ధులను ఉన్నత స్థాయికి ఎదిగేలా ఆయన కృాఎషి చేశారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,పలువురు ఉపాద్యాయులు,విధ్యార్ధులు పాల్గోన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం... సమాజం సంతోషంగా ఉంటాయి



**మొదటి పేజి తరువాయి :**నగదు బహుమతులు అందించారు. బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మేరకు గచ్చిబౌలి స్టేడియంలో పింక్ పవర్ రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. 3కే, 5కే, 10కే రన్ కార్యక్రమాన్ని పెట్టారు. ఈ అవగాహన రన్‌లో ఐటీ, ఇతర ప్రైవేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో ఈ పరుగు చాలా ఉత్సాహంగా సాగింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో స్థానం సంపాదించడానికి పెద్ద ఎత్తున నిర్వహించారు.మారుతున్న జీవనశైలి కారణంగా చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.

## వృద్ధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర మంత్రి డి. అనసూయ సీతక్క




సిటీబ్యూరో,మేజర్ న్యూస్ః వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనివ,వృద్ధులపట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చట్టపరంగా త గిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి అవగాహన ర్యాలీ ఆదివారం నెక్లెస్ రోడ్‌లోని జల విహార్ పార్క్ వద్ద వికలాంగులు,వయో వృద్ధులు,ట్రాన్స్ జెండర్,సాధికారిత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులు,వృద్ధుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వయో వృద్ధులకోసం ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు,వృద్ధులు, తల్లిదండ్రులు,వయో వృద్ధులను గౌరవంగా ఉండాలని,వారిని చిన్న చూపు చూడకూడదని,వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని ఆమె చెప్పారు. వృద్ధులను ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని,వృద్ధులపట్ల గౌరవ అభిమానాలు చూపించాలని, వారిని సంరక్షించుకోవడం మనపై ఉందని ఆమె తెలిపారు. 1990 సంవత్సరంలో ఐక్య రాజ్య సమితి ప్రకటించిన విధంగా ప్రతి ఏటా అక్టోబరు,1వ తేదిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. తల్లదండ్రుల పోషణ,సంక్షేమ చట్టం -2007 పూర్తి స్థాయిలో అమలు చేస్తామని,వృద్ధులపట్ల నిర్లక్ష్యంగా,అన్యాయం ప్రదర్శిస్తే శిక్ష తప్పదనిఆమె సూచించారు. వయో వృద్ధులు పిలలకు ఏప్పుడు భారం,బరువుకాదని,ఉమ్మడి కుటుంబ వ్యవస్థ,మన సంప్రదాయాలను పిల్లలకు తెలపాలని ఆమె పేర్కొన్నారు. వృద్ధులపై దాడులు చేస్తే తప్పకుండా చట్ట ప్రకారం విక్షార్హులని,వయో వృద్ధుల చట్టాన్ని మరింత బలవంతం చేస్తామన్నారు. సమాజంలో వృద్ధులపట్ల సురక్షితమైన వాతావరణాన్ని అందించగలమని,వృద్ధులు,ఏమైనా సమస్యలుసలహాలు అందిస్తే పరిశీలనలో తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం రాష్ర మంత్రి ప్రత్యేకంగా అవగాహన ర్యాలీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జలవిహార్‌నుంచి పీపుల్స్ ప్లాజావరకు కొనసాగింది. ఈ ర్యాలీలో సుమారు వేయ్యి మంది వృద్ధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య,దివ్యాంగుల,వయో వృద్ధుల,మహిళా సంక్షేమ శాఖ సంచాలకులు బి. శైలజ ,సహ సంచాలకులు రాజేందర్, ఏన్జీఓ సంఘాలు, అనుబంధ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పడి పది నెలలైనా విశ్వకర్మల సమస్యలు పట్టించుకోవడం లేదు

- ఐకమత్యంతో ముందుకు సాగుదాం - సమస్యలను సాదించుకుందాం
- విశ్వకర్మ ప్రతినిదుల సమావేశంలో వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అన్ని విధాలుగా వెనుకబడి ఉన్న విశ్వకర్మలను పాలకవర్గాలు పట్టించుకోకపోవడం బాధాకరమని, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో విశ్వకర్మల సమస్యలు కొన్నైనా పరిష్కారం అవుతాయని ఆశించిన తమకు నిరాశే మిగిలిందని విశ్వకర్మ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబాటులో ఉన్న విశ్వకర్మల సమస్యల సాధన కోసం ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వకర్మ జాతి పెద్దలకు పదవులపై ఉన్న ధ్యాస జాతి అభివృద్ధిపై లేక పోవడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలోని బిసి సాధికారిక భవనంలో పడాల బ్రహ్మచారి ఆధ్వన్యంలో ఆదివారం జరిగింది. సమాజంలోని అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న పాలకవర్గాలు విశ్వకర్మలను మాత్రం విస్మరిస్తున్నాయని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. విశ్వకర్మ నాయకులు పదవులు కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు కానీ, జాతి అభ్యున్నతి, సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగడం లేదని విమర్శించారు. ఎవరిని నమ్ముకోవడంలో ప్రయోజనం లేదని, సమస్యల సాధనకోసం మనమే ఉద్యమించాలని అభిప్రాయంవ్యక్తం చేశారు. తదుపరి సమావేశంలో కనీసం 25 మందితో ఒక టీంగా ఏర్పడి ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి మన సమస్యల సాధనకు మనమే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. విన్నవించుకున్న కొద్ది నెలల తర్వాతనైనా సమస్యల సాధనకు ప్రభుత్వం ముందుకు రాని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని, అందుకనుగుణంగా పోరాట కార్యక్రమాలను రూపొందించుకుందామని నిర్ణయించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ సిఐ సుదర్శన్‌చారి, వడ్ల హనుమాన్, రాళ్ల బండి విష్ణుచారి, పొనుగంటి లక్ష్మణచారి, వెంకటేశం, తోవిటి విద్యాసాగర్, లింగాచారి, అంజయ్యచారి, తాడోజు సోమయ్య, పవన్‌చారి, డిఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎమ్ కార్డు లేని వారు ఎవరూ ఉండనరడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు : బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఏటీఎమ్ కార్డు లేని వారు ఎవరూ ఉండనరడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బ్యాంకింగ్ వ్యవస్థ విస్తృతి పెరగడం, ప్రభుత్వాలు కూడా సంక్షేమ పథకాల మొత్తాన్ని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుండడంతో ప్రతీ ఒక్కరూ బ్యాంక్ ఖాతా తీస్తున్నారు. దీనికి తోడు ఏటీఎమ్ కార్డుల వినియోగం కూడా భారీగా పెరిగిందని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని ప్రణీత్ ప్రణవ్ లీఫ్ లోని క్లబ్ హౌస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిఐసిఐ ఏటీఎం ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటీఎం సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, కాలనీ




ప్రెసిడెంట్ అశోక్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ తేజ, జనరల్ సెక్రటరీ గజేందర్ జాయింట్ సెక్రటరీ సంధ్య, సభ్యులు శ్రీనివాస్, శేషగిరి, మనోజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాలరా మీకు అండగా బిఆర్ఎస్ ఉంది




**మొదటి పేజి తరువాయి :**కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నగర బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయపరంగా పోరాటం చేస్తామని వెల్లడించారు. సామాన్య జనాలకి ఇబ్బంది గురిచేస్తన్న ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా మూసీ బాధితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపారు..60 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో పేదలు ఉంటున్నారు. అధికారులే నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. అక్కడ నివసించే ప్రజలు ట్యాక్స్‌లు కడుతున్నారు. ఇప్పుడు అక్రమం అంటూ ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఆదర్శవంతమైన పాలన అందిస్తారనే విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారు . కానీ, సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. బాధితులు ధైర్యంగా ఉండండి మీకు మేము అండగా ఉంటామని భరోసానిచ్చారు. కేసీఆర్ నాయకత్వలోనే తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలను కంటికి పాపలా కాపాడకుంటామని స్పష్టం చేశారు. మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాధవరం కృష్ణారావు అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ అదివారం మరణించారు. సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలోని బొంతు రామ్మోహన్ నివాసం నుండి ఉదయం అంతియ యాత్ర ప్రారంభమై మల్లాపూర్ మహాప్రస్థానంలో 11గంటలకు దహన సంస్కారాలు నిర్వహించనున్నట్లు ఆయన కుటుంభసభ్యులు తెలిపారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు అనుగుణంగానే సమస్యలను తెలిపిన వెంటనే మంత్రివర్యులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట 126 డివిజన్ లోని సంజయ్ పురి కాలనీలో వాటర్ వర్క్స సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో, అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా బస్తీ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరవున సిసి రోడ్ నిర్మాణానికి 72 లక్షలు మంజూరు చేసింది. ఆదివారం సంజయ్ పురి కాలనికి విచ్చేసి, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎన్నో రోజులుగా అస్తవ్యస్తంగా మారిన రోడ్లతో ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలు కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 72 లక్షలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అక్కడికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్ రషీద్ భాయ్, కాలనీవాసులు దామోదర్ రావు, వెంకటేశ్వరరావు, సత్య గుప్తా, ఇస్మాయిల్, భాగ్యలక్ష్మి గౌస్, లక్ష్మీనరసింహులు, రాములు గౌడ్, వి శ్రీకాంత్ రెడ్డి, రవి, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతల్లో ప్రతిభ చూపిన బెస్ట్ లైబ్రేరియన్ 'గాడిచర్ల మదన్‌మోహన్'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అశోక్ నగర్(చిక్కడపల్లి) లోని శ్రీవ ట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయంలో టెక్నికల్ సెక్షన్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న గాడిచర్ల మదన్ మోహన్ నేడు సోమవారం (సెప్టెంబర్ 30)న ఉద్యోగవిరమణ చేస్తున్నారు .తన ప్రతిభకు పొందిన కీర్తికిరీటాలు ఎన్నో...2021-2022 సంవత్సరానికి గాను హైదరాబాద్ నగర గ్రంథాల య సంస్థ నుండి బెస్ట్ లైబ్రేరియన్‌గా అవార్డును పొందారు. 12-6-22 న 'కామన్‌డయాస్ ప్రతిభాపురస్కారాన్ని' అందుకున్నారు. 2023-24సంవత్సరానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీఎన్జీఓ హైదరాబాద్ చే బెస్ట్ ఎంప్లాయి అవార్డును అందుకున్నారు. 2024సంవత్సరా నికి గాను రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ నుండి ఉత్తమ గ్రంథపా లకునిగా పురస్కారాన్ని అందుకు న్నారు .గాడిచర్ల పద్మాబాయి, రామారావు దంపుతులు మాదన్‌మో హన్ తల్లిదండ్రులు. 26.9.1963న గాడిచర్ల పుట్టినతేది.బీఏ మ్యాథ్స్ పూర్తి అయ్యాక బీఎల్ఐసీ పూర్తి చేసారు. ఓయూ దూరవిద్యనుండి ఎంఏ సోషియాలజీ పూర్తిచేసారు. 23.3. 1988 గ్రేడ్3 లైబ్రేరియన్‌గా మెదక్ జిల్లా నంగునూరు మండల శాఖా గ్రంథాలయంలోజూన్1997 వరకు పనిచేసారు. జూన్1997-2010 వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని వర్గల్ మండల శాఖా గ్రంథాల యంలో పనిచేసారు. అనంతరం మరో సంవత్సరం జోగిపేట శాఖా గ్రంథాల యంలో బాధ్యతలు నిర్వహించారు. 3.4.2011 సంగారెడ్డి జిల్లా కేంద్రగ్రంథాల యంలో పనిచేసారు. 3.2.2012 గ్రేడ్2 లైబ్రేరియన్ గా పదోన్నతి పొందారు అక్కడే 2018 వరకు సేవలు అందించారు.సాధారణ జోనల్ బదిలీలు అనంతరం 18జూన్ 2018 న హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని ఇంద్ర ప్రస్థ కాలనీ (డీడీకాలనీ)శాఖా గ్రంథాలయానికి బదిలీ అయ్యారు. అదనపు బాధ్యతగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో పనిచేసారు. 28.12 .2020 గ్రేడ్1 లైబ్రేరియన్‌గా పదోన్నతి పొందారు. హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయం టెక్నికల్ సెక్షన్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు తీసుకున్నారు....ఇలా వీరి ఉద్యోగ ప్రస్థానం సాగింది. ప్రతిభా, మంచి వ్యక్తిత్వం, ఆధ్యాత్మిక భావన,స్నేహభావన, సమర్ధ నాయకత్వంతో ఉద్యోగబాధ్యతలను పూర్తిచేసుకున్న గాడిచర్ల మదన్ మోహన్ సేవలను గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, అధికారులు అభినందిస్తున్నారు. నేడు గాడిచర్ల ఉద్యోగవిరమణ కార్యాక్రమం చిక్కడపల్లి సీసీఎల్‌లో నిర్వహిస్తున్నట్లు మదన్‌మోహన్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# పేదలపై ప్రతాపం వద్దు - బడా బాబుల కబ్జాలపై చర్యలు తీసుకోండి

## బిఎస్‌పి ఎల్బీనగర్ ఇన్‌ఛార్జ్ జక్కా యాదగిరి డిమాండ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ఏర్పాటు అయిన తెలంగాణ ప్రభుత్వం కబ్జాలు, అక్రమ నిర్మాణాల పేరుతో ఉండడానికి నీడ ఏర్పాటు చేసుకున్న వారి ఇండ్లను కూల్చి వేయడం సరైన పద్ధతి కాదని, పేదలపై కాకుండా బడా బాబుల అక్రమాలు, కబ్జాలపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ జక్కా యాదగిరి డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి ప్రజలు రూపాయి రూపాయి కూడ బెట్టి సొంతింటి ని నిర్మించుకుంటె ఎఫ్‌టిఎల్, పరిధి, బఫర్‌జోన్ అంటూ కూల్చి వేయడం ఏంటని, బడా బాబులు చెరువులు, కుంటలను కబ్జా చేసి వెంచర్లు చేస్తే అలాంటి వాటిపై చర్యలు తీసుకోకుండా పేదల ఇండ్లను కూల్చి వేయడం హేయమైన చర్య అన్నారు. పేద, మద్య తరగతి ప్రజల ఇండ్ల కూల్చి వేతలను నిరసిస్తు హస్తినాపురం సెంట్రల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్‌పి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. హైడ్రా తీరుతో పేద, మధ్య తరగతి వారే ఎక్కువగా బజారున పడుతున్నారని సందర్భంగా జక్కా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలలోని ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్‌లలో వెంచర్లు చేసి అమ్ముకున్న వారిని మొదలు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్‌నగర్ బతుకమ్మకుంట, మన్సూరాబాద్ లోని పెద్ద చెరువు,



హరిహరపురంలోని కప్పల చెరువు, బైరామల్‌గూడ చెరువు, సాయినగర్ చెరువులలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చి వేయాలని ఈ సందర్భంగా జక్కా యాదగిరి హైడ్రా అధికారులకు సూచించారు. ఆక్రమణకు గురైన బైరామల్‌గూడ చెరువును కాపాడుతానన్న అప్పటి ఎంపి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఈ విషయంపై ఎల్బీనగర్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారని యాదగిరి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆనగల్ల స్వామి, అనిల్ యాదవ్, ఎర్ర అశోక్, సత్యం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందనగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న రోడ్లు, వీధిదీపాలు, కరెంటు స్థంభాల సమస్యలను కాలనీ వాసులు కార్పోరేటర్‌కు వివరించారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్థానని హామీ ఇచ్చారు. కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటాచలం, జనరల్ సెక్రటరీ నరసింహ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, శ్రీకాంత్, విక్రమ్, శ్రీనివాస్, సూర్యనారాయణ, మోహన్, మహిళా నాయకులు భ్రమరాంబ, సృజన, పద్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ నగర్ బస్తీ సమస్యలపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ పాదయాత్ర



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ బస్తీలో స్థానిక సమస్యలపై పాదయాత్ర ఆదివారం రోజున నిర్వహించారు. స్థానిక సమస్యలపై స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే అధికారులు సమస్యలను గాలికి వదిలేశారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ విమర్శించారు. గత మూడు మాసములుగా అంబర్‌నగర్ బస్తీలోని ఇంటి నెంబరు. 11-3- 416/58/103, వద్ద ఎనిమిది నివాసాలలో డ్రైనేజీ పైపులోని కలుషితం నివాసాలలోని బోర్లలోకి ప్రవహించి నీరంతా దుర్వాసనతో రావడం జరిగిందని, ఇదంతా కూడా గత సంవత్సం వేసినటువంటి డ్రైనేజీ లైన్, పైపులైన్లకు సిమెంట్ పూత సరిగ్గా వేయకపోవడం మూలంగా కలుషితానికి కారణమని రవి ప్రసాద్ గౌడ్ తెలపారు. బస్తీలోని అంతర్గత సందులన్నీ కూడా మంచినీరు మరియు డ్రైనేజీ యొక్క లైన్లు వేసిన తర్వాత తవ్విన గుంతలను పూడ్చక పోవడం మూలంగా నీరు నిలిచి దోమల బారిన దుర్వాసన, నడవడానికి కష్టంగా మారిందని స్థానికులు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ పాదయాత్రలో అశోక్ నగర్ బస్తీ అధ్యక్షులు ఓములు మరియు బస్తీవాసులు ఆర్. నర్సింగ్, రాజు, శ్రావణ్ కుమార్, విజయమ్మ, భారతమ్మ, సక్కుబాయి, రాణి, బాలమని, నాగేంద్రబాబు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ కుటుంబానికి డబుల్ బెడ్ రూం అందుతుంది సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కమలానగర్ బస్తీలో నివాసాలు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి తప్పకుండా డబుల్ బెడ్ రూము అందుతుంది ఎవ్వరు అధైర్యపడవద్దని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. కమలానగర్‌లో ప్రభుత్వం చేపట్టిన 210 డబుల్ బెడ్ రూముల నిర్మణంలో అధికారులు 102 మందికి ఇండ్లు కేటాయించారు. కొంత మంది లబ్ధిదారులకు నేటికి ఇండ్లు అందలేదు. ఈ మేరకు కొద్ది రోజుల నుండి మూసీ ప్రక్షాణలో భాగంగా హైడ్రా కూల్చివేతల్లో నివాసాలు కోల్పోతున్న వారికి ఇక్కడ డబుల్ బెడ్ రూములు కేటాయిస్తున్నారు అన్న ప్రచారం జరగడంతో ఇండ్లు దక్కని లబ్ధిదారులు కమలానగర్‌లోని డబుల్ బెడ్ రూముల వద్ద రెండు రోజుల నుండి ఆందోళన చేపడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆదివారం ఆందోళన చేస్తున్న మహిళలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవినీతి లేకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇండ్లు అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్,డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ,అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ లు అదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధ్యతయుతంగా తమ విధులను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని గాంధీ నగర్ కు చెందిన సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆహ్వానించారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి వచ్చే నెల 3 వ తేదీ నుండి బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీ నగర్ లో గల కమిటీ హాల్ లో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలను రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, చందర్ యాదవ్, సుదర్శన్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృాఎతి పట్ల మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. కొండాపూర్ లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పురుషోత్తం రెడ్డి పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# అవగాహనతోనే ప్రోస్టేట్ క్యాన్సర్‌పై విజయం

- ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరికి వచ్చే అవకాశం,
- ముందుగా గుర్తిస్తే నాణ్యమైన జీవితం,
- ఏఐఎన్యూ సీనియర్ డాక్టర్ శ్రీనివాస్







హైదరాబాద్,మేజర్ న్యూస్: (సిటీ బ్యూరో) : ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరికి వచ్చే అవకాశం ఉన్న ప్రోస్టేట్ క్యాన్సర్ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) దిల్సుఖ్నగర్ ఫెసిలిటీ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబరు నెలను ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన మాసంగా గుర్తించి.. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషిచేస్తున్న నేపథ్యంలో,ఆదివారం ఏఐఎన్యూ దిల్సుఖ్నగర్ శాఖ ఆధ్వర్యంలో, ఒక అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఏఐఎన్యూ వైద్యులు, సిబ్బందితో పాటు.. గతంలో ఇక్కడ ఈ వ్యాధికి చికిత్స చేయించుకున్న పలువురు రోగులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ తర్వాత అత్యంత ఎక్కువగా వచ్చేది ప్రోస్టేట్ క్యాన్సరే. ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరు దీని బారిన పడుతున్నారు. కానీ, దీనికి ఎలాంటి లక్షణాలూ బయటపడవు. చాపకింద నీరులా వ్యాపిస్తుంది. దాదాపు నాలుగోదశకు వచ్చేవరకు అసలు ఇది ఉందన్న విషయమే చాలావరకు తెలియదు అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన ఈ వ్యాధి గురించి పురుషుల్లో అవగాహన చాలా తక్కువ. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రోస్టేట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ నెలను ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన మాసంగా గుర్తించారు. సాధారణంగా ప్రోస్టేట్ క్యాన్సర్ అనేది శరీరమంతా విస్తరించేవరకూ దాని లక్షణాలు ఏవీ అంత త్వరగా బయటపడవు. అందువల్ల ముందస్తు పరీక్షలు చేయించుకోవడమే తరుణోపాయం అన్నారు. 50 ఏళ్లు దాటిన పురుషులందరూ ప్రతి సంవత్సరం ఒకసారి ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ (పీఎస్ఏ), డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్ (డీఆర్ఈ) అనే రెండు సాధారణ పరీక్షలు చేయించుకుంటే ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చు. ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా ఇంతకుముందు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినా, లేదా మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు ఏవైనా వచ్చినా తప్పనిసరిగా ఒక యూరాలజిస్టును సంప్రదించి, ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ అవగాహన నడక కార్యక్రమంలో సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్ర బోస్, మహిళా యూరాలజిస్టు డాక్టర్ దీప్తి, నెఫ్రాలజిస్టు డాక్టర్ వలీ, ఎనస్థీషియన్లు స్నిగ్ధ, రామకృష్ణ, రఘునాథ్, సల్మాన్, ఏఐఎన్యూ దిల్సుఖ్నగర్ సిబ్బంది, పలువురు పాత పేషెంట్లు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాదాపూర్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించిన పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ




మాదాపూర్, మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో సొసైటీ ఆఫీస్ బిల్డింగ్ ను పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అయ్యప్ప సొసైటీ ఆఫీస్ భవనాన్ని సకాలంలో పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయమని ,ఆఫీస్ బిల్డింగ్ ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. అదేవిధంగా ఆఫీస్ భవనంలో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు,జన్మదిన వేడుకలు నిర్వహి ంచుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉంద న్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు .ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అయ్యప్ప సొసైటీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ కేవి రావు, వైస్ ప్రెసిడెంట్ డి వి రత్నం, ట్రెజరర్ ప్రసాద్, ట్రెజరర్ తిరుపతి రాజు, కమిటీ మెంబర్లు భవాని, పద్మజ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## బైక్ దొంగలు అరెస్ట్, 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం,

# చిలకలగూడా పోలీసులను అభినందించిన ఉన్నతాధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించడం కోసం వాహనాల చోరీకి పాల్పడి వ్యక్తిని చిలకలగూడా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడితో పాటు వాటిని కొనుగోలు చేసిన మరో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి 18 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ డీసీపీ బీ బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పరిగికి చెందిన కే. శ్రీనివాస్ (35) నగరానికి 15 క్రితం వచ్చాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ 2019లో ఒక మహిళను పెళ్లి చేసుకున్నాడు. కాగా ఆమె 2020 లో కోవిడ్‌తో మృతి చెందినట్లు తెలిపారు. మరో మహిళను 2022 లో పెళ్లి చేసుకున్నాడు. ఆమె మూడు నెలలకే వదిలి పెట్టింది. కాగా మద్యం, గంజాయి లాంటి దుర్వ్యసనాలు, జల్సాలకు అలవాటు పడ్డాడు. అందుకోసం సంపాదించడం కోసం ప్రభుత్వ దవాఖానాల వద్ద, మెట్రో పార్కింగ్ వద్ద నిలిపి ఉన్న బైక్‌లను చోరీ చేసి వాటిని అమ్మడం ద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం ప్రవృత్తిగా మార్చుకున్నట్లు వివరించారు. అందులో భాగంగా గాంధీ ఆసుపత్రి, నీలోఫర్, ఉస్మానియా, మెదక్ ప్రభుత్వ హాస్పిటల్‌తో పాటు పలు మెట్రోస్టేషన్‌ల వద్ద చోరీలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. అదనపు డీసీపీ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చిలకలగూడా పోలీసులు చాలా చాకచక్యంగా చెందించాలని అభినందించారు.

## హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

**మాజీ మంత్రి దానం నాగేందర్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కొద్ది రోజులు హైదరాబాద్ నగరంలో హైడ్రా పేరుతో నిరుపేదల ఇండ్లను అమానవీయంగా కూల్చివేస్తున్న సంఘటనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ఆరోపణల చేశారు. మూసీ పరీవాహకంలో కూల్చివేతలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ప్రత్యామ్నా మార్గాలు చూపకుండా పేదల ఇండ్లను కూల్చి వేయడం సరికాదన్నారు. నగరంలో జలవిహార్, హైమ్యాక్స్ లాంటివి ఎన్నో అక్రమ కట్టడాలు చాలా ఉన్నాయనీ ,వాటి విషయం లో ప్రభుత్వం మొదట చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాంటి వాటిని వదిలిపెట్టి సామాన్యుల ఇండ్లను కూల్చడం ఎంతవరకు సమంజసమని అయన ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఇండ్లకు రెడ్ మార్క్ పెట్టడం తొందరపాటు చర్యగా అయన అభివర్నించారు. కూల్చిన ఇండ్లకు స్థానికంగానే బాధితులకు వసతి కల్పిస్తే మంచిదని , అలా చేస్తే వారి నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురుకోవాల్సిన ఇబ్బంది ఉండదని ఆయన సుచించారు. పేదలు నివసించే స్లమ్ జోలికి వెళ్లొద్దని తాను ముఖ్యమంత్రికి ముందే చెప్పానని గుర్తు చేశారు. ఈ విషయం లో ప్రతిపక్ష పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయి అని.... గతంలో ముఖ్యమంత్రి కెసీఆర్ , కే.టి.అర్ లు కూడా నాలా ఆక్రమణ ల విషయం లో చర్యలు తీసుకుని కూల్చివేతలు చేసి ఇప్పుడు అదే విషయం లో తమ ముఖ్యమంత్రి నీ అవమాన పరిచే విధంగా అమాయక ప్రజలను తప్పు దోవ పట్టించడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మూసి నది పరివాహక ప్రాంతంలో ఇళ్లను కోల్పోయే వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అందుకు తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకు వెళతానని హామీనిచ్చారు..హరీష్ రావు ఎందుకు తమ ప్రభుత్వం పై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. సమావేశం లో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పొరేటర్ మామిడి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం నిర్మాణంలో నివాసాలను కోల్పోయిన 56 మందికి ఇండ్లు ఇవ్వండి

**- కమలానగర్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ హైదర్**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కమలానగర్ బస్తీని తొలగించి ఆ నాటి ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రముల లబ్ధిదారుల్లో చేము సైతం ఇండ్లు కోల్పోయాము, మాకు న్యాయం చేస్తు 56 మందికి ఇండ్లు కేటాయించాలని బస్తీ వ్యవస్థాపక అధ్యక్ష్యులు షేక్ హైదర్ ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలానగర్ బస్తీ పేరుపై ఉన్న ఈ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలకు తప్పకుండా డబుల్ బెడ్ రూములు అందుతాయి అన్న హామీ మేరకు మా ఇండ్లను త్యాగం చేయడంతో పాటు యేండ్లుగా ఎన్నో కష్టాలను ఎదుర్కుంటున్న వారిలో ఈ 56 కుటుంబాలను ప్రక్కన పెట్టి అధికారులు లబ్ధిదారుల లీస్టు సిద్ధం చేయడంలో రాజకీయంగా ఎత్తుగడలు ఉండవచ్చు కాని ఈ వీరిలో కొంత మందికి పట్టాలు ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్న అని పేర్కొన్నారు. కోర్టును ఆశ్రహించడంతో పాటు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మా కష్టాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెల్లడం, ముఖ్యమంత్రి కార్యాలయంలో సైతం మా వద్ద ఉన్న పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. న్యాయ బద్ధంగా మేము లబ్ధిదారులమో కాదో విచారన చేసి 56 మందికి ఇండ్లు కేటాయించాలని వారు ప్రభుత్వానికి, సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, పరంధాములు, జైరాం, బుచ్చయ్య, సయ్యద్ ఖలీల్, మహ్మద్ ఇబ్రహీం, లలిత, ఖైరూన్ బేగం, హుస్సైన్ బీ, సలిమా బీ, శివమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన 'పీఎన్ఆర్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఓ బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం పీఎన్ ఆర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజే షన్ ఛైర్మన్ పిట్టల నాగరాజు ఏడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశా రు. వినాయక్ నగర్ చెందిన రషీద్ ఖాన్ సామాజిక సేవా కార్యకర్త. గత 4 రోజుల క్రితం ఆయన పనిపై బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో తన మోటర్ బైక్ నుండి కిందపడటంతో కాలు ఫ్రాక్చర్ అయ్యింది. ఆదివారం సమాచారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నేత పిట్టల శీనివాస్ సూచనతో పీఎన్ ఆర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ పిట్టల నాగరాజు వెంటనే స్పందించారు. హుటాహు టిన ఆయన బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే రషీద్ కు, వైద్య ఖర్చుల నిమిత్తం పిట్టల నాగరాజు తన స్వంతంగా ఐదువేల రూపాయల నగదు అందచేశారు. అదనంగా మరో రెండు వేల రూపాయల వరకూ మందులను ఇప్పించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ... బాధితుడు త్వరగా కోలుకుని తన దైనందిన కార్యక్రమా లలో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఎవరు ఆపదలో ఉన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎల్లవేళలా అండగా ఉంటాడ న్నారు. తామంతా హన్మంతన్న చూపిన బాటలో నడుస్తూ తమకు చేతనైన విధంగా ప్రజలకు సేవలందిస్తున్నామని చెప్పారు. బాధితుడు రషీద్ మాట్లాడుతూ..ప్రమాదానికి గురైన విషయం



తెలుసుకుని తన ఇంటికి వచ్చి పరామర్శించడమే కాకుండా, ఆర్థిక సహాయం అందచేసినందుకు పిట్టల నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా పిట్టల నాగరాజు అందరికీ తెలిసిన వారని, గత కొన్నేళ్లుగా ఆయన అనేక మంది పేదలకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆపదలో ఉంటే వెంటనే స్పందించే ఇలాంటి నాయకులే, నేటి సమాజానికి కావాలని రషీద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పలువురు పాల్గొన్నారు

# నేటి నుంచి కూకట్‌పల్లిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశాం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు ప్రతి ఏటా కూకట్ పల్లిలోని అత్యంత వైభవంగా జరుపు తున్నామని ఈ సంవత్సరం కూడా జరుగు వేడుకలకు సర్వం సిద్ధం చేశామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో అత్యంత వైభవంగా జరిగే బతుకమ్మ వేడుకలు సోమవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సోమవారం మొదటి బతుకమ్మ.. బుధ వారం పెద్దల అమావాస్య..8 వ తేదీన అట్ల బతుకమ్మ.. 9వ తేదీన అలిగిన బతుకమ్మ పదవ తేదీన సద్దుల బతుకమ్మ 12వ తేదీన విజయదశమి వేడుకలు అత్యంత ఘనంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే చివరి రోజైన విజయదశమి రోజున కూకట్ పల్లి రామాలయం వద్ద సాయంత్రం 5:30 గంటలకు జమ్మి పూజ, రంగధాముని చెరువు వద్ద విద్యుత్ కాంతుల వెలుగులతో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు కనులవిందు చేసే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు కూకట్పల్లిలో జరుగు బతుకమ్మ వేడుకల్లో కూకట్ పల్లి గ్రామ మహిళలు కూడా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# హెచ్ఎంఎటిలో విశిష్ట హొమియో వైద్యుడు డా. జయసూర్య జయంతి స్మారకోపన్యాసం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ హెూమియో వైద్యుడు,పూర్వ ఎంపి ,డా. ఎన్.ఎం. జయసూర్య , ఎం.డి. 125 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం హిమాయత్ నగర్ స్ట్రీట్.నెం 1 , హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంస్థ ఆవరణలోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ' జయసూర్య జయంతి ' స్మారక ఉపన్యాసాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హెచ్.ఎం. ఎ.టి.అధ్యక్షుడు డా.కె.గోపాలకృష్ణ స్వాగతోపాన్యాసం చేస్తూ.. డా. జయసూర్య అల్లోపతి వైద్యుడై ఉండి కూడా హెూమియోపతి వైద్యుడిగా తన సేవలు అందించారని కొనియాడారు. ప్రభుత్వం తరపున హెూమియో వైద్యానికి గుర్తింపు వచ్చేవిధంగా ముఖ్య పాత్ర వహించారని తెలియజేసారు. ప్రధాన కార్యదర్శిడా.జి.దుర్గా ప్రసాద్ రావు మాట్లాడుతూ.. అసోసియేషన్ లో నిరంతరం జరిగే ఉచిత హెూమియో వైద్య సేవలు , స్పెషాలిటీ క్లినిక్స్ మరియు ఇతర సేవల గురించి తెలిపారు.

ఈ సందర్భంగా సీనియర్ హెూమియోపతి వైద్యుడు , ఆయుష్ , హెూమియో మాజీ అదనపు సంచాలకులు , ప్రొఫెసర్ డా.జి.జనార్ధన్ రెడ్డి ప్రధాన వక్తగా మరియు ప్రొఫెసర్. డా. కె. కల్పవల్లి ( జిమ్స్ హెూమియో మెడికల్ కాలేజీ ) , డా. వై.అన్నపూర్ణ , డా.మహేక్ సింగ్ లు పానెల్ స్పీకర్లు గా ' ద బ్యూటీ ఆఫ్ అండర్ స్టాండింగ్ మెటీరియా మెడికా ' అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జయసూర్య , చి.శిల్ప ఎండోమెంట్ ట్రస్ట్ మరియు శ్రీ సూర్య తేజ హెూమియో స్టోర్స్ %ఁ% శ్రీ సూర్య మానిక్ హెూమియో ఫార్మాస్యూటికల్స్ , హైదరాబాద్ వారు స్పాన్సర్ చేసారు. అనంతరం హెచ్.ఎం.ఎ.టి తరపున ,ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని , జిమ్స్ హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ , ప్రొఫెసర్ డా. ఎన్ .సి.ధోలే ను ' టీచర్ అఫ్ ది ఇయర్ - 2024 ' అవార్డు తో సత్కరించారు.ఈ కార్యక్రమం స్పాన్సర్ డా.ఎ. మానిక్ ప్రభు ని సత్కరించారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం.ఎ.టి.గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ,స్పాన్సర్ డా.ఎ.మానిక్ ప్రభు నగరానికి చెందిన హెూమియో ప్రాక్టీషనర్స్ , హెూమియో మెడికల్ కాలేజీల నుండి ఫ్యాకల్టీ మరియు ఇంటర్న్ , పి.జి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు.

# చిరెక్ ఇంటర్నేషనల్‌లో నేషనల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ గ్రాండ్ ఓపెనింగ్ వేడుక




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క సరికొత్త సెరిలింగంపల్లి క్యాంపస్‌లో చాలా ఉత్సాహంగా ప్రారంభమైంది. 28 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2024 వరకు జరిగే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ దేశవ్యాప్తంగా 60కి పైగా జట్లు ప్రతిభను ప్రదర్శిస్తారు. అథ్లెటిసిజం మరియు క్రీడాస్ఫూర్తికి సంబంధించిన 14 మరియు 19 ఏళ్లలోపు బాలబాలికలు ఉత్తేజకరమైన ప్రదర్శనలో పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను మిస్టర్ నార్మన్ ఇసాక్, వరల్డ్ టెక్నికల్ డెలిగేట్ మరియు మాజీ కమీషనర్ ప్రారంభించారు. ఆట పట్ల తన నైపుణ్యం మరియు అభిరుచిని పంచుకున్నారు. శ్రీమతి పుష్పా సెంథిల్‌కుమార్, నేషనల్ టీమ్ సెంటర్ పాయింట్ మరియు మహిళల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ కూడా వేడుకలో పాల్గొన్నారు. మరియు ప్రేరణాత్మక ప్రసంగంతో యువకులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి సంచిత రాహా మాట్లాడుతూ, ఇంటర్నేషనల్‌లో విద్యావేత్తల వలె క్రీడలు అంతర్లీనంగా ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. విద్యావేత్తల చొరవకు మించి పూర్తి వ్యక్తిగత డ్రైవ్‌లను అభివృద్ధి చేయడంపై మా దృష్టి. ఇది క్రీడలు మరియు ఇతర పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా జట్టుకృషిని, స్థితిస్థాపకత మరియు నాయకత్వాన్ని పెంపొందిస్తుంది.ఈ నిబద్ధతకు కొత్త సెరిలింగంపల్లి క్యాంపస్ అత్యాధునిక సౌకర్యాలతో ఉదాహరణగా ఉంది, ఇందులో 4.5 ఎకరాల ఎలివేటెడ్ స్పోర్ట్స్ డెక్‌తో పాటు ఐదు ఇండోర్ మరియు అవుట్‌డోర్ బాస్కెట్‌బాల్ కోర్టులు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. ఈ సౌకర్యాలు విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు అథ్లెటిక్ ఎక్సలెన్స్‌ను కొనసాగించడానికి అనుమతిస్తాయి.రాబోయే కొద్ది రోజుల్లో, మైదానాలు యువ క్రీడాకారులు తమ అభిరుచి, నైపుణ్యం మరియు జట్టుకృషిని ప్రదర్శించడానికి వేదికగా ఉపయోగపడతాయి. చిరెక్ జాతీయ క్రీడలు భారత యువతలోని క్రీడా ప్రతిభను హైలైట్ చేయడమే కాకుండా విద్యావేత్తలు మరియు క్రీడలు రెండింటిలోనూ భవిష్యత్ స్టార్‌లను పెంపొందించడానికి మా అంకితభావాన్ని పునరుద్ఘాటించాయి.

# గచ్చిబౌలిలో వీ నోరిష్ యువర్ హెల్త్, న్యూగట్ క్లౌడ్ కిచెన్ ప్రారంభం

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యాంకర్ సుమ కనకాల తెలిపారు. గచ్చిబౌలిలో వీ నోరిష్ యువర్‌హెల్త్ క్లౌడ్ కిచెన్ దేశీన్యూట్రి ద్వారా న్యూగట్ సహకారంతో అత్యాధునిక క్లినికల్ న్యూట్రిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి బంధువులు, స్నేహితులు ఉంటారని, కానీ చివర వరకు మనతో ఉండేది మన శరీరం మాత్రమేనన్నారు. ఈ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. శరీరానికి ఇస్తున్న ఫుడ్ ఆరోగ్యంగా ఉండాలన్నారు. మనలో చాలా మంది ఇన్వెస్ట్మెంట్స్ చేస్తూ ఉంటారని, ముఖ్యంగా మన శరీరంపై చేయాల్సిన ఇన్వెస్ట్మెంట్ పై మర్చిపోతుంటారన్నారు. ఆరోగ్యానికి సంబంధించి నిపుణుల సలహాలు అవసరమన్నారు. ఒకప్పుడు అమ్మమ్మలు, నానమ్మలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసే వారన్నారు. ఇప్పుడు అది లేదన్నారు. ఈ కాలంలో అందరూ మిల్లెట్స్ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీ నోరిష్ యువర్‌హెల్త్ వ్యవస్థాపకురాలు, చైల్డ్, డయాబెటిక్ న్యూట్రిషనిస్ట్ సుస్మా జట్టి మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం వైపు అడుగులు వేస్తున్నారన్నారు. మిల్లెట్స్ తో ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చున్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చడమే లక్ష్యమన్నారు. దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ఇష్టపడే వ్యక్తులకు




తగిన పోషకాహార ప్రణాళికలు, మార్గదర్శకాలను అందించనున్నామని చెప్పారు.ఈ సందర్భంగా సీఎండీ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్కంధన్ని గ్రూప్ అనుబంధ సంస్థ దేశీన్యూట్రి ద్వారా న్యూగట్ భాగస్వామ్యం అయిందన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే క్లౌడ్ కిచెన్ పని చేస్తున్నందున, న్యూగట్ పోషకాహారం, రుచిని సమతుల్యం చేసేందుకు రూపొందించిన ఆరోగ్యకరమైన భోజనాన్ని అందిస్తుందన్నారు. రుచికరమైన ఆహారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఐఐఎంఆర్ న్యూట్రిహబ్ సీఈవో దయాకర్ రావు పాల్గొన్నా

# దేశ వ్యాప్తంగా సనాతన బోర్డు ఏర్పాటు చేయాలి : పాతూరు సుధాకర్ రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు



హైదరాబాద్/మేజర్ న్యూస్ : తప్పును, తిరుపతి పై వొస్తున్న కలంకాన్ని మరుగునపరిచి మసిపూసే విధంగా జగన్ తన తిరుపతి దర్శనాన్ని రద్దు చేసుకొని తాను చేసిన తప్పునుప్రజలకు తేటతెల్లం చేశారని భారత జాతీయ జనతా పార్టీ. తెలంగాణ రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన నగరం లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మాట్లాడుతూ, తన తప్పు కప్పి పుచ్చుకోవడానికి వైసిపి నాయకులు, కార్యకర్తలతో,ఏ పి లోని దేవాలయాల్లో పూజలకు పిలుపు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి న్యాయవిచారణ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. దేశంలో అన్ని దేవాలయాలోని పవిత్రతను,ఆస్తులను, ఆదాయాన్ని హిందు ధర్మాన్ని కాపాడే హిందూ సనాతన బోర్డును ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరుతున్నామన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
30 సెప్టెంబర్ 2024

# హయత్‌నగర్ మండల ప్రైవేట్ పాఠశాలల గౌరవ అధ్యక్షులుగా శాంతినికేతన్ రాధాక్రిష్ణ

## అధ్యక్షులుగా హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ జి. సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శివసింధూ ఎల్. ప్రశాంత్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ మండల ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్. రాధాక్రిష్ణ, అధ్యక్షులుగా హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జి. సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శివ సింధూ హై స్కూల్ చైర్మన్ ఎల్. ప్రశాంత్‌కుమార్, కోశాధికారిగా విజేత మోడల్ స్కూల్ చైర్మన్ రామారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాధాక్రిష్ణ, అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, కోశాధికారి రామారావులు మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, విద్యా సంస్థల పాత్ర కూడా ఎంతో కీలక మని అందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే సంకల్పంతో, పెరుగుతున్నజనాభాకు అనుగుణంగా విద్యను అందించాలనే సంకల్పంతో ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటయ్యాయన్నారు. పాఠశాలల నిర్వహణలో ఎంతటి అవాంతరాలు ఎదురైనా కూడా విద్యార్థులకు విద్యాభ్యాసం చేస్తు పాఠశాలలు నిర్వహిస్తున్నామన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో కూడా విద్యా సంస్థలను మూసి వేసి కూడా ఉపాధ్యాయులు, సిబ్బందికి వేతనాలు ఇచ్చి విద్యా సంస్థలను కాపాడుకున్నామన్నారు. విద్యా సంస్థల నిర్వహణలో సమస్యలు ఎదురైనా విద్యాదానం మహాదానం అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని అలాంటి తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు.

# బిల్డింగ్ ఓనర్‌తో బయపడి కండ్లు మూసుకొని ఉంటున్న మలక్‌పేట్ సర్కిల్ నెంబర్ 6




మలక్పేట్ కన్స్టన్సీ అక్బర్బాగ్ డివిజన్, చెర్మస్ బ్యాక్ సైడ్ ఆనంద్ నగర్ లో H. NO. 16-2-147/48/A రెండు ఫ్లోర్ పర్మిషన్ తీసుకొని ఐదు ఫ్లోర్లు కట్టుతున్నాడని అదే కాలోనికి సంబంధించిన కాలనీ వాళ్లు జిహెచ్ ఎంసి వాళ్లకు ఇన్ఫర్మేషన్ ఇస్తే, జిహెచ్ఎంసి వాళ్లు బిల్డింగ్ దగ్గర వచ్చి పర్మిషన్ అడిగితే, జిహెచ్ఎంసి వాళ్ల మీదనే కోపంతో రగిలిపోతూ మీరు నా బిల్డింగ్ కి డిమాలిష్ చేసే సత్తా మీకు ఉందా? దమ్ముంటే దిమాలిష్ చేయండి అని కండ్లలో కండ్లు వేసుకుంటూ బిల్డింగ్ ఓనర్ మాట్లాడుతూ నాకు పెద్ద లీడర్ కొడుకుతో సంబంధాలు ఉన్నాయని, వాళ్ల హెూటల్లకు నెంబర్ వన్ ఉల్లిగడ్డ సప్లై చేస్తానని, నేను పెద్ద ఉల్లిగడ్డ వ్యాపారి అని అనడంతో జిహెచ్ఎంసి వాళ్లు వెనక తిరిగారని ప్రజలు అనడం జరిగింది. జిహెచ్ఎంసి వాళ్లు సామాన్య ప్రజలు ఒక చిన్న రూమ్ కట్టుకుంటే ఇమ్మీడియేట్లీ డిమాలిష్ చేస్తారని, ఎవరు ఇల్లీగల్ బిల్డింగ్ కట్టుకుంటాడో వాళ్లకు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉంటే జిహెచ్ఎంసి వాళ్లు ఇల్లీగల్ బిల్డింగుల జోలికి పోరని ఇదే ఒక సాక్ష్యం సామాన్య ప్రజలు ఒక చిన్న రేకుల ఇల్లు కట్టుకోవాలంటే రాజకీయ నాయకులతో సంబంధాలు ఉండవలసిందేనా ? ఇక్కడి ప్రజలు ప్రశ్న? ఏది ఏమైనా సామాన్యుల ప్రజలకు ఒక న్యాయమా? లీడర్లతో సంబంధాలు పెట్టుకుని ఇల్లీగల్ బిల్డింగ్ కట్టుకుంటే వారికి ఒక న్యాయమా? అని అక్బర్బాగ్ ప్రజలు అడగడం జరుగుతుంది. ఈ బిల్డింగ్ మీద జిహెచ్ఎంసి ఎసిపికి, డిప్యూటీ కమిషనర్ గారికి, చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ గారికి ఇక్కడి ప్రజలు ఇన్ఫర్మేషన్ ఇచ్చినామని అనడం జరిగింది. నాలుగు నెలల ముందు ఇన్ఫర్మేషన్ ఇచ్చినామని, ఇప్పుడు గృహప్రవేశానికి దగ్గర వస్తున్న ఎటువంటి ఈ బిల్డింగ్ మీద చర్యలు తీసుకోలేదని జిహెచ్ఎంసి వాళ్ల మీద అక్బర్ బాగ్ ప్రజలు కోపంతో రగిలిపోతున్నారు. ముందు ముందు జిహెచ్ఎంసి వాళ్లు ఈ ఇల్లీగల్ బిల్డింగ్ మీద ఏం చర్యలు తీసుకుంటారో ? చూద్దాం అని కాలనీవాసులు ఎదురుచూస్తున్నారు.

# మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న బాధితులను తరలించి-డబుల్ బెడ్ రూమ్‌లకు కేటాయింపు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూసి నది ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు చేపట్టినందున, మూసి పరివా హక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు పునరావాసం కల్పించే చర్యల్లో భాగంగా అక్కడి ప్రజల ఇండ్లను ఖాళీ చేయించి, వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించి,డబుల్‌బెడ్ రూమ్ తాళాలను అందజేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం హిమాయత్‌నగర్ మండలంలోని శంకర్‌నగర్ కాలనీకి చెందిన ఫాతిమా బేగం,ఎం.డి. సాదిక్,రేష్మా బేగం,ఫర్జానా బేగం,గౌసోద్దీన్,అబ్దుల్ రహమాన్ కుటుంబాలను వినాయక వీధిలోని నాజనీమ్ బేగం, నూర్జహాన్ అహ్మద్ ఖురేషి,నాంపల్లి మండలంలోని నాగమణి, మల్లమ్మ, టి. పార్వతిబాయి, పి. ఏల్లమ్మ,సంగీత,సి. రాజు, ఈ. పాండు,సి. యాదయ్య,ఎం. పార్వతమ్మ,బాల నర్సమ్మ, ఎం. బి. నాగమణి అందరు కల్సి మొత్తం20 కుటుం బాలను తరలించి, వారికి డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో 9 కుటుంబాలకు సైదాబాద్ మండలంలోని పిల్లి గుడిసెల్లోగల నిర్మించిన లు డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయంలో డబుల్‌బెడ్ రూమ్‌లను కేటాయించడం జరిగిందన్నారు. నాంపల్లి,ఆసిఫ్‌నగర్ జియాగూడకు చెందిన 11 కుటుంబాలను డబుల్ బెడ్ రూమ్‌లోకి తరలించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ మండల తహసిల్దార్ అనితారెడ్డి, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతిల చేతులమీదుగా మూసి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్‌ల తాళాలను అందజేసి,వారందరిని డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయానికి డి.సి.ఎం.లలో జిల్లా యంత్రాంగం దగ్గరగా ఉండి,వారికి కేటాయించిన ప్రాంతాల్లోగల డబుల్‌బెడ్ రూమ్ భవన సముదాయాలకు తరలించారు.

# ఈనెల 30న భారీ నిరసన కార్యక్రమాలు : విహెచ్‌పి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తిరు మల తిరుపతి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ ఘటనను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తోందనీ, ఈ దుశ్చర్యకు పాల్పడ్డ దోషులను కఠిన ంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 30వ తేదీ సోమవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలువు నిస్తున్నట్లు తెలిపింది. లడ్డు కల్తీకి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తూ సోమ వారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి యుత నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ నరసింహ మూర్తి గారు శ్రీ లక్ష్మీ నారాయణ గారు తెలియజేశారు. ప్రధాన కూడళ్లలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ.. కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్ర మానికి రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ హాజరై వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపా డాలని వారు విజ్ఞప్తి చేశారు. వెంక టేశ్వర స్వామి భక్తులు, అయ్యప్ప భక్తులు, శివ భక్తులు, భజన మండలి సభ్యులు, వినాయక ఉత్సవ నిర్వాహ కులు, దేవాలయాల కమి టీల సభ్యు లు, అందరూ ఈ నిరసన కార్య క్రమ ంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా హిందువులను కోరుతున్నట్లు నాయకులు తెలిపారు.

# మానవ జీవన శైలిలోని ప్రతి ఒక్కరు ఆహార అలవాట్లను అలవర్చుకోవాలి

## నేడు ప్రపంచ హృదయ దినోత్సవం

## కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే (ప్రపంచ హృాఎదయ దినోత్సవం) కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మెన్ శ్రీ రామచంద్రరావు తో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. ప్రపంచ హృాఎదయ దినోత్సవం సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించేందుకు శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. గుండెపోట్లకు దూరంగా ఉండాలంటే యువత నిత్యం వాకింగ్ చేయాలన్నారు. ఆహారపదార్థాల్లో రసాయనాలు మిశ్రమం అవుతున్నాయని, దీంతో గుండె జబ్బులు హెచ్చు మీరుతున్నాయని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం, శరీరానికి వ్యాయామం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సీనియర్ సిటిజన్లు, యువకులు, హోలిస్టిక్ హాస్పిటల్ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్కారం :




సరసిజ; లేఖిని కార్యక్రమం లో పలువురు సాహితీ మూ ర్తులను సత్కరించారు. ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మేఘాలయ గవర్నర్ విజయ శంకర్‌ను కలిసిన నలంద విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస రాజా, డైరెక్టర్ సూర్యనారాయణ కాశ్యప్ వర్మ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మేఘాలయ గవర్నర్ సీ.హెచ్.విజయ శంకర్ ఆదివారం నగరానికి వచ్చిన సందర్భంగా వెంగళరావునగర్ నలందా విద్యా సంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా, డైరెక్టర్ మంతెన సూర్య నారాయణ కాశ్యప్ వర్మ మర్యాద పూర్వకంగా కలిసారు. బేగంపేట్‌లోని ఒక హోటల్‌లో ఆయనను కలిసి తమ సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం నలంద చైర్మన్ శ్రీనివాస రాజా మాట్లాడుతూ సీ.హెచ్.విజయ శంకర్ పరిణతి చెందిన రాజకీయ నాయకుడని, పరిపాలనా దక్షత కలవారని, విజయ శంకర్‌తో తమకు ఎంతో సాన్నిహిత్యముందని, ఆయన అపారమైన తన అనుభవంతో ఎన్నో పదవులకు వన్నె తెచ్చారని పేర్కొన్నారు. తాను మేఘాలయ గవర్నర్‌గా నియమింపబడడం అక్కడి ప్రజల అదృష్టమని శ్రీనివాస రాజా అన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు కేటాయింపు



## –జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం
## - జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు
## - కూకట్‌పల్లిలో ఇండ్లు పట్టాల దరఖాస్తుల స్వీకరణ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడ బ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాలకు అతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి,గంగరాజు, నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్ రావు, మురళీ , నిమ్మల శ్రీనివాస్, హరిబాబు,సామెల రాము పాల్గొన్నారు.

## గణేష్ బాబుకు "సాహిత్య కృషిపుంగవ" బిరుదు ప్రధానం..



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రముఖ కవి సాహితీ సుత్రామ బిరుదాంకితుడు డాక్టర్ రాపాక ఏకాంబరాచార్యులు 85వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమము డాక్టర్ రాపాక ఏకాంబరాచార్యుల స్మారక పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమానికి మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సాహిత్య రంగంలో విశిష్ట సేవ చేసిన వారికి పురస్కారములు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా కొండపి ఎస్ వి గణేష్ బాబుకి"సాహిత్య కృషిపుంగవ" అనే బిరుదుతో గణేష్ బాబు చేసిన సాహిత్య సేవకు ఈ పురస్కారం లభించింది స్థానిక విరాట్ విశ్వకర్మ భవన్లో మచిలీపట్నంలో ఈ కార్యక్రమమ్ జరిగింది ఈ సందర్భంగా గణేష్ బాబు మాట్లాడుతూ ఈ పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ పురస్కారము తన తల్లిదండ్రులకు అంకితం ఇచ్చారు. .ఈ మేరకు గణేశ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.

## మహిళలకు ఇబ్బంది లేకుండా బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ విజయవంతమయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సూచించారు. రానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఆమె ఆదివారం బతుకమ్మ కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలకు మరమ్మత్తులు చేపట్టి అవసరమైన చోట్ల విద్యుత్ లైట్లను అమర్చాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, భద్రయ్య, తులసి దాస్, స్థానిక నాయకులు ఆంజనేయులు, జగదీష్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కొండలరావు శ్రీనివాస్ సాగర్, రవీందర్ రావు, సోమయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్న, రమేష్ రావ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సత్కరించిన కేశపోయిన శ్రీధర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటో ఎగ్జిబిషన్ ను ఆదివారం నగర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాటిని వీక్షించేందుకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎం పి బండి సంజయ్ ను హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ శాలువాతో సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పందిర్ల ప్రసాద్, సూర్య ప్రకాష్ సింగ్, నర్సింగ్ ముదిరాజ్, మల్లేష్, రంజిత్ పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్యలను పరిష్కరించాలి

### షేక్ హ్యాండ్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ నేతల డిమాండ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగరంలో రోజురోజుకు సమస్యాత్మకంగా మారుతున్న ట్రాఫిక్ మరియు కాలుష్య సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని షేక్ హ్యాండ్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరగూడలోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. నగరంలో ట్రాఫిక్ మరియు కాలుష్యానికి కారణం కార్లు ఇతర జిల్లాల నుంచి వస్తున్న పర్మిషన్ లేని ఆటో వాహనాలనీ తెలిపారు. ప్రైవేట్ కార్లలో ముగ్గురు కంటే తక్కువ మంది ప్రయాణించడానికి నిషేధించాలని, ఓలా, ఉబర్, రాపిడ్ ద్వారా నడుస్తున్న ప్రైవేటు టూ వీలర్ బైక్లను కూడా నగరంలో నిషేధించాలన్నారు. వీటిపై నిషేధం విధిస్తే దేశ నగరాలలో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలుస్తుందని తెలిపారు. కానీ అధికారులు ట్రాఫిక్ మరియు కాలుష్య సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ట్రాఫిక్ రద్దీతో ప్రజలు తమ విలువైన సమయాన్ని రోడ్లపైనే గడపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలని కోరారు. లేకుంటే నగరం పొల్యూషన్ మరియు ట్రాఫిక్ తో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు సయ్యద్ మక్బూల్, ఎండి లతీఫ్, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ ఖాదిర్, మహ్మద్ అమీన్, అఫ్రోస్ అలీ , అక్తర్ పాల్గొన్నారు.

# సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'వీల్ చైర్స్' బహుకరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యం లో ఇద్దరికి అవసరమైన వీల్ చైర్లు బహుకరించారు. వివరాలిలా ఉన్నాయి.
ఉప్పల్ కు చెందిన దధీశ్యాం కుమార్ దివ్యాంగునికి, అలాగే కాన్సర్ పేషంట్ నరసమ్మకి సురభి వారధి ఫౌండేషన్' ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు చేతుల మీదుగా ఆదివారం వీల్ ఛైర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..ఈ కార్యక్రమానికి దాత నానక్ రాంగూడ కు చెందిన స్పర్శ హాస్పిటల్ వారన్నారు. వారు తమకు అందచేసిన రూ. 6000 ఆర్ధిక సహాయంతో ఒక్కొక్కరికి రూ 3 వేలు ఖరీదు చేసే హాస్పిటల్ వీల్ చైర్స్ 2 ఇచ్చినట్లు చెప్పారు. అదే విధంగా నాగరాజు అనే వ్యక్తికి ఆక్సిడెంట్ లో రెండు కాళ్ళు పోయి ఉపాధి కోల్పోయి ఆర్ధిక ఇబ్బందులతో సతమతమ వుతుండటంతో అతని పిల్లలకు బస్ పాస్ అమౌంట్ రూ.1,200 ఇచ్చినట్లు తెలిపారు. నేటికీ సమాజంలో కనీసప్రాథమిక అవసరాలు సరిగా లేని పేదలు ఎందరో ఉన్నారని, అలాంటి వారిని గుర్తించి తమ సేవా సంస్థ వారికి సహాయం అందచేస్తుందన్నారు.
పలువురు దాతల నుంచి తమకు వివిధ రూపాలుగా అందుతున్న విరాళాలను పేదల కోసం వినియోగిస్తున్నట్లు ఆయన చెప్పారు.మన్నారు. నిరు పేదలకు అవసరమైన నూతన దుస్తులు, మందులు, పుస్తకాలు, నిత్యావసర సరుకులు వంటివి పంపిణీ చేస్తుంటామని తెలియజేశారు. తాము చేసే ఇలాంటి సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి, మానవత్వంతో స్పందించితమ వంతు ఆర్ధిక సహాయాన్ని సురభి వారధి ఫౌండేషన్ కు అందచేయాలని ఛైర్మన్ డాక్టర్ ఎం బీ ఆర్ కామేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణపై మాలలు ఉద్యమించాలి : వి ఎల్. రాజు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వర్గీకరణ, క్రిమిలేయర్ఎ పై మాలలు ఉద్యమించాలని, ఎస్సి,ఎ స్టీ వర్గీకరణ. క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా. 30న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. డాక్టర్. వీ. ఎల్. రాజు పిలుపు ఇచ్చారు.ఆదివారం మహానాడు కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ, స చివాలయం ముట్టడి చేయాలనీ, తెలంగాణ ప్రభుత్వానికి సరైన గుణ పాఠం చెప్పాలని ఒక ఊ హాత్మకంగా మాల మహానాడు శ్రేణులు పూర్తి సిద్ధం అయినా, కొన్ని అనివార్య కారణాలు, ఎత్తుగడల్లో భాగంగా సోమవారం సై ఫాబాద్ పోలీస్ పరిధిలోని ట్యాంక్ బండ్. డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహం 1గంటలకు నిరసన, 2గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోతెలంగాణ మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేసారు. సదస్సు లో దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది.ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ ప్రధాన వక్త గా, సమితి కో చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ. వివిధ కులసంఘాలు. పార్టీ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సమితి లో భాగస్వామ్య%శీ% లోని వివిధ దళిత రాజకీయ పార్టీ లు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. రాజ్యాధికారం కావాలి అంటూ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.

# సత్కారం

అనంద్ గ్రూప్ ధార్మిక కార్య క్రమం కూచిమంచి అగ్రహారం లో నగరానికి చెందిన ఫోటోగ్రాఫర్ మేడిపల్లి యాదగిరికి ఆత్మీయ సత్కారం జరిగింది.
ఈమేరకు యాదగిరి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు:
ముషీరాబాద్ మేజర్ న్యూస్



# మణికొండలో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

## అభిమానులను అలరించిన గుంటూరు కారం ఫేమ్ సినీనటి శ్రీలీల





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ బ్యూరో): హైదరాబాదు నగరంలోని మణికొండ లో మాంగళ్య షాపింగ్ మాల్ 22వ స్టోర్ ను సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను మణికొండ లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీలీల షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్

లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేశారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ,తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 22స్టోర్ లు ప్రారంభించాం అన్నారు. అతి త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాం అని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ



ంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి శ్రీలీలను చూడడానికి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా శ్రీలీల గుంటూరు కారం, ధమాకా పాటలకు స్టెప్పులు వేసి అభిమానులను అలరించింది

### హైదరాబాద్ నగరం

# భిన్న సంస్కృతులకు నిలయం

## ఓనం వేడుకల్లో మంత్రి సీతక్క



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరం ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుంటుందని, అందుకే వివిధ రాష్ట్రాలకు, ప్రాంతాలకు చెందినవారు ఇక్కడికి రావడానికి ఇష్టపడటమే కాకుండా వారి సొంత ప్రాంతంగా భావిస్తారని మంత్రి సీతక్క అన్నారు. శేరిలింగంపల్లి, నల్లగండ్ల మళయాళీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓనం వేడుకలను నిర్వహించారు. 20 గెటెడ్ కమ్యూనిటీలకు చెందిన దాదావు 800లకుపైగా ఉన్న మళయాలీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి నల్లగండ్లలోని ఎపిస్టెమో స్కూల్లో నిర్వహించిన వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీక్కతోపాటు ప్రత్యేక అతిధిగా అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుత రావు బొప్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన నగరమన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం సైతం ఎలాంటి భేషజాలకు పోకుండా ప్రతి ఒక్కరిని కడుపున పెట్టుకొని చూసుకుటుందన్నారు. ఈ కారణంగానే ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆధ్వర్యంలో నగరానికి భారీ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి, తమ వ్యాపారాలను విస్తరించడానికి ముందుకొస్తున్నాయన్నారు. బొప్పన అచ్యుతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ పండుగ వచ్చినా అందరూ కలసి కట్టుగా చేసుకుంటారన్నారు. అంతా ఒక కుటుంబంలా ఉంటారన్నారు. ఇలాంటి అద్భుతమైన వేడుకలలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. వేడుకలో బాగంగా ఇక్కడ పుష్పాలంకరణ, గోషయాత్ర, స్థానిక క్రీడలతో కూడిన ఓనంకలి, అరిటాకులతో నిర్వహించే సద్య, మళయాలీల సంస్కృతిక నృత్యమైన కథాకళి తదితర వేడుకలతో అందరిని ఆకట్టుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

# అన్ని కాలనీలలో పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతా

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని పార్క్‌లను ప్రజల సౌకర్యార్థం మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ లో నూతనంగా నిర్మితమైన పార్క్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలోని పార్క్ ల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. స్థానికులకు ఆహ్లాద కరమైన వాతావరణం, మానసిక ఉల్లాసం అందించేలా పార్క్ లను సర్వాంగ సుందరం గా తీర్చిదిద్దుతానన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కాలనీలో గత రెండు నెలల క్రితం పార్క్ నిర్మాణ పనులకు తాను శ్రీకారం చుట్టానని అన్నారు. జీహెచ్ఎంసీ, అర్బన్ బయో డైవర్సి (యుబీటీ) వారి సహకారంతో రూ 11 లక్షల అంచనా వ్యయంతో ఈ పార్క్ లో అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. ఈ పనులకు తానే కొబ్బరి కాయ కొట్టానని ఆమె చెప్పారు. గత 30 సంవత్సరాలుగా నిరుప యోగంగా ఉన్న ఈ స్థలంలో అతి పురాతన మైన చిన్న కమ్యూనిటి హాల్ ఉండేదన్నారు. దీనిని ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ గా వినియో గించే వారని చెప్పారు. తాను కార్పొరేటర్ అయిన తరువాత కాలనీ వాసుల వినతి మేరకు ఈ పార్క్ స్థలాన్ని పరిరక్షించి, దీని పురోభివృద్ధికి తగిన చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు. 30 ఏళ్ళ తర్వాత తమ కాలనీలో గ్రీనరీ తో పాటు చిన్నారులకు, పెద్దలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదకర మైన పార్క్ ను అందుబాటులో కి తీసుకుని రావడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, తులసి, రవి కుమార్, షేక్ ముంతాజిమ్, సుబ్రమణ్యం, హసన్ పాషా, ఎండీ షరీఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### శాఖల మధ్య సమన్వయ లోపంతోనే

# ప్రమాదాలు

## జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




హయత్ నగర్, మేజర్ న్యూస్: విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేవీఎం షాపింగ్ మాల్ నుండి పనామా మాంగళ్య షాపింగ్ మాల్ వరకు హైవే రోడ్డుకు కాలనీల యొక్క కనెక్టింగ్ రోడ్లు ధ్వంసమై ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని కేవీఎం షాపింగ్ మాల్ ఆగమయ్య నగర్ కాలనీ వద్ద గాయత్రీ అపార్ట్మెంట్ స్థానికులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆదివారం రోడ్డును పరిశీలించి, నిరసన వ్యక్తం చేసి, అధికారుల పై మండిపడ్డారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బీ, జీహెచ్ ఎంసీ శాఖల అధికారుల మధ్య సమన్వయం లేక ధ్వంసమైన రోడ్లల్లో కంకర రాళ్ళు తేలి స్థానికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పునరుద్ధరణ పనులు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తుండడం అధికారులు చర్యలు తీసుకోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే రోడ్ల పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, వేణా రెడ్డి, కరుణాకర్ యాదవ్, రామేందర్, గిరిప్రసాద్ రెడ్డి, వృాషి కుమార్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని పాత గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉగాది జగదీష్, మాదాసు రాము, లక్ష్మణ్, బాలు, వికాస్, బండారి నర్సింహా, శ్రీనివాస్, యాదగిరి, శివ కుమార్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# సాక్షులను భయపెడుతున్న సీఐ కంది జితేందర్ రెడ్డిని అరెస్టు చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అశ్వరావుపేట దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులైన సి.ఐ జితేందర్ రెడ్డి మరియు యితర కానిస్టేబుల్లను ఎస్.సి,ఎస్.టి చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని వివిధ దళిత సంఘాలు, పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్బాగ్ ,దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్,ప్రొఫెసర్ అన్వర్ ఖాన్,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గడ్డం సదానందం,ప్రముఖ గాయకులు మచ్చ దేవేందర్,సావిత్రి భాయిపూలే మహిళా సంఘం రాష్ట్రఅధ్యక్షురాలు గన్నారపు సరోజన, ప్రముఖ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్,మాలమహానాడు జాతీయ నాయకులు పిల్లి సుధాకర్,కె ఏ ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గురుమిల్ల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.చక్రవర్తి,సుశృత దేవర్స్ తల్లి కందిక కోమల,దళిత బాధితులు కృష్ణవేణి,శంకరమ్మ తదితరులు పాల్గని మాట్లాడారు... ఈ సందర్భంగా
జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ... దళిత ఎస్ఐ ఆత్మహత్య కు కారకులైన సి.ఐ జితేందర్ రెడ్డి ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు.ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ మాట్లాడుతూ.. ఎస్ఐ దళితుడు కావడం వల్లనే ఆయన సమస్య ను పట్టించుకోవడంలేదన్నారు.బండారి లక్ష్మయ్య మాట్లాడుతూ.. దళిత ఎస్ఐ మరణవాంగ్మూలాన్ని కూడ పట్టించుకోవడం లేదన్నారు.గడ్డం సదానందం మాట్లాడుతూ.. పోలీసు డిపార్టుమెంట్ సి.ఐ జితేందర్ రెడ్డిని కాపాడడానికి ప్రయత్నిస్తున్నదనీ పేర్కొన్నారు. నిందితులను అరెస్టు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఈ ఆవశ్యక బీమా ప్లాన్స్‌తో మీ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేయండి

### జీవితములో, మన ప్రియమైన వారి సురక్షత మరియు సంక్షేమాన్ని నిర్ధారించడము మనకు ఉన్న అతిపెద్ద బాధ్యత

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మీ జీవితకాలం దాటి స్థిరమైన పునాదిని అందించుటలో సహాయపడే ముఖ్యమైన జీవిత బీమా ప్లాన్స్ ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఒక టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అనేది అత్యంత సాధారణమైన, ఆవశ్యకమైన బీమా ఉత్పత్తి. ఇది మీరు లేనప్పుడు మీ కుటుంబ జీవనశైలికి, ఖర్చులకు సహకరించేందుకు కవరేజ్ ను నిర్ధారిస్తుంది. టర్మ్ ప్రీమియమ్స్ సరసమైనవి. కవరేజ్ మొత్తము (సమ్ అస్యూర్డ్), మీరు కవర్ అయి ఉండే వయసు పై చాలా ఎంపికలను అందిస్తాయి. మార్కెట్-సంబంధిత రిస్క్ లు తీసుకోకుండా ప్రత్యేక ఆర్థిక లక్ష్యాలను చేరుకోవాలని ఆశించేవారి కొరకు, సేవింగ్స్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ పొదుపు మరియు లైఫ్ కవరేజ్ యొక్క ఖచ్చితమైన కలయికను అందిస్తాయి. ఈ ప్లాన్స్ టర్మ్ చివరిలో హామీఇవ్వబడిన మొత్తాన్ని అందిస్తాయి, తద్వారా అనుకోని సంఘటనలలో కూడా మీ ఆర్థిక లక్ష్యాలను సురక్షితంగా ఉంచుతాయి. సేవింగ్స్ ప్లాన్స్ అనేవి దీర్ఘ-కాలిక హామీఇవ్వబడిన వడ్డీ రేట్లు అందించే కొన్ని ఆర్థిక ఇన్స్ట్రుమెంట్స్ లో ఒకటి. చాలా యూలిప్స్ పెట్టుబడి వృద్ధి మరియు లైఫ్ కవర్ అందిస్తూనే, మీ దీర్ఘ-కాలిక ఆర్థిక లక్ష్యాలు మరియు రిస్క్ ఆపెటైట్ తో అనుసంధానించబడే అనేక నిధుల నుండి ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తాయి. శ్రీ శ్రీనిధి శ్యామ రావు, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, బంధన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఇలా చెప్పారు,"మీ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేయడం ముఖ్యమైన బాధ్యతలలో ఒకటి. బంధన్ లైఫ్ వద్ద,మేము బీమాను సరసమైనదిగా మరియు అందరికి సులభమైనది చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా టర్మ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తి, బంధంలైఫ్ %అ%టర్మ్ ప్రైమ్, భారతదేశములోని కుటుంబాలకు సరసమైన, సులభమైన మరియు విశ్వసనీయమైన జీవిత బీమాను అందించుటకు రూపొందించబడింది. %అ%టర్మ్ ప్రైమ్ ప్రతి ఒక్కరి అవసరాలకు తగినట్లుగా కస్టమైజ్ చేసుకోవచ్చు. "ప్రధానంగా కష్టతరమైన కాగితంపని లేదా భరించగలిగే శక్తి కారణంగా తగినంత జీవిత బీమా లేని జనాభా ఇంకా ఉన్నారు. అందుకే, మేము దీనిని అందుబాటులో ఉండేదిగా, బైట్-సైజ్డ్ మరియు సున్నా-కాగితంపని ఉత్పత్తిగా చేయటానికి చాలా కృషి చేశాము. 99.66% గా ఉన్న మా అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి కలిగిన నిరూపిత ట్రాక్ రికార్డ్ తో, బంధన్ లైఫ్ %అ%టర్మ్ ప్రైమ్ ప్రతి ఒక్క కుటుంబానికి వారి భవిష్యత్తును రక్షించుకొనుటకు తప్పనిసరిగా ఉండవలసినది." మీ ఆర్థిక వ్యూహములో ఈ ప్లాన్స్ చేర్చుకోవడం ద్వారా, మీరు భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండటమే కాకుండా మీ ప్రియమైన వారి కోసం సురక్షిత మరియు స్థిరత్వము యొక్క నిలిచి ఉండే వారసత్వాన్ని నిర్ధారిస్తారు.

# వందక పైగా బాల చెలిమి గ్రంధాలయాలను ఏర్పాటు చేసాము : ప్రొఫెసర్. వేద కుమార్

హైదరాబాద్/ మేజర్ న్యూస్ : చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ బాలచెలిమి గ్రంథాలయాల నిర్వహణపై అక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ సెమినార్ హాల్లో ఆదివారం అకాడమీ,అధ్యక్షులు బాలచెలిమి, దక్కన్ ల్యాండ్ పత్రికల సంపాదకులు మణికొండ వేదకుమార్ అద్వర్యం లో కార్యక్రమం జరిగిన కార్యక్రమం లో వేదకుమార్ మాట్లాడుతూ, చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ లక్ష్యాలు, కార్యచరణ గురించి వివరించారు.ఇందుల భాగంగా సృజనాత్మక కార్యక్రమాల నిర్వహణతో 15 జిల్లాలలో బాల చెలిమి గ్రంథాలయాలు ఏర్పాటు చేశామని, 100 బాల చెలిమి గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు.ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా. రియాజ్ మాట్లాడుతూ వేదిక ప్రాంగణాన్ని తెలంగాణ చైతన్యాన్ని కలిగించే ప్రదేశంగా చూస్తానన్నారు . అనేక కోణాలలో కనిపించే అతి కొద్ది మందిలో వేదకుమార్ ముఖ్యులని, అతను వ్యక్తి కాదు, వ్యవస్థ అన్నారు. రాబోయే గ్రంథాలయ వారోత్సవలలో భాగంగా బాలచెలిమి వారియర్స్ తో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పుస్తక ప్రదర్శనలో బాలచెలిమి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలచెలమి గ్రంథాలయ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట డిగ్రీకాలేజ్ లైబ్రరీయన్ %ణతీ%.



బి. వెంకటేశ్వర్లు, గవర్నమెంటు సిటీ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ %ణతీ%. చెకోని రవికుమార్ రచయిత్రి %ణతీ%. అమరవాది నీరజ మహా అకాడమీ, డైరెక్టర్ మల్లికార్జున రావు , సంఘసేవకుడు రాజలింగం ప్రసంగించారు. కార్యశాలలోబాల చెలిమి గ్రంథాలయ ప్రతినిధులు, బాలల రచయితలు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాల చెలిమి గ్రంథా లయ నిర్వాహకులు తమ అనుభవాలను పంచుకున్నారు. బాలచెలిమి గ్రం థాల యాల రాష్ట్ర కన్వీనర గరిపల్లి అశోక్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బాల చెలిమి గ్రంథాలయ కో ఆర్డినేటర్ ఖైజర్ భాషా వందన సమర్పణ చేశారు.

# హామ్‌స్టెక్ స్పోర్ట్స్ మానియా 2024



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హామ్‌స్‌టెక్ యొక్క అత్యంత ఎదురుచూసిన స్పోర్ట్స్ మానియా 2024 పోటీ యొక్క శక్తిని మరియు సృజనాత్మకత యొక్క స్ఫూర్తిని ఒకచోట చేర్చి అత్యంత ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆరు హామ్‌స్‌టెక్ కేంద్రాల నుండి 500ం మంది విద్యార్థులు పాల్గొన్నారు, వారు బ్యాడ్మింటన్, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ మరియు మరిన్ని క్రీడల యొక్క ఉత్తేజకరమైన లైనప్‌లో పాల్గొన్నారు.ఫిట్‌నెస్ మరియు సృజనాత్మకతను ఏకీకృతం చేయడానికి దాని ప్రత్యేక విధానంలో, హామ్‌స్‌టెక్ తన విద్యార్థులలో సంపూర్ణ వృద్ధిని పెంపొందించడం కొనసాగిస్తుంది, శారీరక దృఢత్వం సృజనాత్మక నైపుణ్యాన్ని పెంపొందించగలదని రుజువు చేస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మరియు గౌరవ అతిథి అయిన పారుపల్లి కశ్యప్ తన ఉనికిని మరియు స్ఫూర్తిదాయకమైన మాటలతో ఈవెంట్‌కు మరింత ఉత్సాహాన్ని జోడించారు. అతను భారతదేశం అంతటా యువ క్రీడాకారులకు స్థిరంగా ఒక రోల్ మోడల్‌గా ఉన్నాడు క్రీడ పట్ల అతని అభిరుచి మరియు అతని విజయాలు భారతీయ బ్యాడ్మింటన్‌కు కొత్త ప్రమాణాలను నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో హామ్స్‌టెక్ నాయకత్వం నుండి హృదయపూర్వక భాగస్వామ్యం మరియు ప్రోత్సాహం కూడా లభించింది. హామ్‌స్‌టెక్ కాలేజ్ ఆఫ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ సీఈఓ అజితారెడ్డి మాట్లాడుతూ. "హామ్‌స్‌టెక్‌లో, మేము మంచి గుండ్రని వ్యక్తులను ప్రోత్సహించడాన్ని విశ్వసిస్తాము. మేము సృజనాత్మక రంగాలలో విద్యార్థులను సాధికారపరచడానికి ప్రసిద్ధి చెందినప్పటికీ, సమతుల్యత యొక్క ప్రాముఖ్యతను కూడా మేము అర్థం చేసుకున్నాము. క్రీడలు పాత్రను నిర్మించడంలో, క్రమశిక్షణను పెంపొందించడంలో మరియు నాయకత్వాన్ని బోధించడంలో కీలకపాత్ర పోషిస్తాయి అవి మైదానంలో ఉన్నట్లే జీవితంలో కూడా అంతే అవసరం." హామ్‌స్‌టెక్ స్పోర్ట్స్ మానియా సంపూర్ణ విద్యకు హామ్‌స్‌టెక్ నిబద్ధతకు నిదర్శనం, విద్యార్థులు భౌతికంగా మరియు సృజనాత్మకంగా రాణించేలా చేస్తుంది. ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు చిరస్మరణీయ విజయాలతో, స్పోర్ట్స్ మానియా 2024 రాబోయే హామ్‌స్‌టెక్ ఈవెంట్‌లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది అన్నారు.

# నేటి నుంచి కూకట్‌పల్లిలో బతుకమ్మ సంబురాలు.. కమిటీ సభ్యులు కంచనపల్లి నాగరాజు

**- బతుకమ్మ వేడుకల కోసం పని ఏర్పాటు చేశాం -10వ తేదీన సద్దుల బతుకమ్మ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సాంస్కృతి పత్రిక అయిన బతుకమ్మ పండుగ సంబరాలు కూకట్ పల్లిలో ఘనంగా నిర్వహిస్తామని కూకట్పల్లి బతుకమ్మ కమిటీ సభ్యులు కంచనపల్లి నాగరాజు తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలు కూకట్ పల్లిలో ఈనెల 30వ తేదీ నుంచి ఘనంగా నిర్వహించనున్నారు. అచ్చమైన పూలతో బతుకమ్మలను పేర్చే కూకట్ పల్లిలో మహిళలు రాష్ట్రంలోనే అతి పెద్ద బతుకమ్మలను ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. బతుకమ్మ పండుగ కోసం మహిళలు పోటీ తత్వంతో బతుకమ్మలను తయారు చేస్తారు. ఈసారి బతుకమ్మలకు అమావస్యకు ముందు రోజు మంగళవారం రావటంతో తొలి రోజు బతుకమ్మ బొడ్డెమ్మలను బయటకు తీసుకురావద్దనే సంప్రదాయం ఉంది. దీంతో సోమవారమే బతుకమ్మ వేడుకలను ప్రారంభిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల కోసం కూకట్ పల్లి అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. కూకట్ పల్లి ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసే ఈ వేడుక లకు మహిళలు భారీ ఎత్తున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 10వ తేదీన సద్దుల బతుకమ్మ నిర్వహించనున్నారు.

# ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో మేనేజర్ శేఖర్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, బిఎంఐ తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్ కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. ఇన్చార్జి సురేష్, ఫస్ట్ కేర్ ఫార్మసీ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం అనంతరం కూడా ఆల్విన్ కాలనీలోని ఫస్ట్ కేర్ ఫార్మసీలో బిఎంఐ పరీక్షలు ప్రతిరోజు ఉచితంగా నిర్వహించబడునని, ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని శేఖర్ తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 8125033352 సంప్రదించవలసిందిగా కోరారు.

# జుట్టురాలే సమస్యకు బత్ర ట్రీట్మెంట్తో పరిష్కారం

### ఏఎక్సోజోమ్ ఆధారిత క్యోజెన్ చికిత్సను ఆవిష్కరించిన డాక్టర్ బాత్రాస్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇటీవల నిర్వహించిన ఓ సర్వే లో జట్టు రాలే సమస్య 2002లో 23 వేలుగా ఉన్న సూచిక 2022లో 83 వేల సూచీకి ఎగబాకిందని ది ట్రైకోలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ మొదటి భారతీయ అధ్యక్షులు, డాక్టర్ బాత్రాస్ ఎం డీ డా. అక్షయ్ బాత్రా తెలిపారు. వంశపార పర్యంగా సంక్రమించే జుట్టురాలే సమస్యకు పరిష్కారంగా డాక్టర్ బాత్రాస్ ఆధ్వర్యంలో అత్యాధునిక ఎక్సోజోమ్ ఆధారిత క్యోజెన్ ట్రిట్మెంట్ను నగరంలోని హొటల్ తాజ్ డెక్కన్ వేదికగా ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా డా. అక్షయ్ బాత్రా మాట్లాడుతూ నగరంతో పాటు దేశంలో జుట్టు రాలే సమస్య మగవారిలో 50 శాతం, మహిళల్లో 22 శాతం గా ఉందని తెలిపారు. ఈ చికిత్సలో వినియోగించే గ్రోత్ ఫ్యాక్టర్లు రిచ్ ఎక్సోజోమ్ విడు దలకు ప్రేరేపిస్తాయని అన్నారు. ఇవి ఫోలికల్ స్టెమ్సెల్స్ను ప్రేరేపించి జుట్టు పెరిగేలా
చేస్తుందని వివరించారు. ఈ ట్రీట్మెంట్లో మొదటి 4 సెష న్స్ లో ఫలితాలు కనిపిస్తాయని, 15 ??? 20 సెషన్లో పూర్తి స్థాయిలో జుట్టు ఉంటుందని భాగంగా పెరుగుదల అన్నారు. సహజ చికిత్సలతో సైన్స్ను సమ్మిళితం చేసిన తమ పరిశోధనలు అద్భుత ఫలితా లను అందిస్తున్నాయని, భా రత్తో పాటు యూకే, యూఏఈ వంటి 5 దేశాల్లో దా దాపు 2వం దలకు పైగా క్లినిక్లో తమ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.డేనియల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోతీ నగర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షునిగా నియమితులైన ఎస్. శ్రీనివాస్ గౌడ్ ను ప్రముఖులు అభినందించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, అంబాల మహేష్ గౌడ్, గంధం యేసు రాజులతోపాటు ప్రముఖులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మోతీ నగర్ గౌడ సంఘం అధ్యక్షునిగా ఎస్ శ్రీనివాస్ గౌడ్, చైర్మన్‌గా ఈ సంజీవ గౌడ్, సలహాదారులుగా బి.సత్యానారాయణ గౌడ్డ్ ఎం బాబు రావు, ఎల్ వెంకయ్య గౌడ్,

## అభినందించిన ప్రముఖులు

ఈ లాలయ్య గౌడ్, సిహెచ్ హనుమం తు గౌడ్, ఉపాధ్యక్షులుగా బి నరసింహ గౌడ్, ఏ గిరిధర్ గౌడ్, ఎం కృాఎష్ణ గౌడ్, జి బాలరాజ్ గౌడ్, ఏ నరేందర్ గౌడ్, జి మురళి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పి వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా ఎం రాంబాబు గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కే నవీన్ గౌడ్, బి సురేందర్ గౌడ్, ఎన్ శ్రీకాంత్ గౌడ్, కే నాగరాజ్ గౌడ్, కే దశరథ్ గౌడ్, వి మనీష్ గౌడ్, కార్యనిర్వాక కార్యదర్శిగా పి గోపాల్ గౌడ్, పి వెంకటేష్ గౌడ్, పి శేఖర్ గౌడ్, బి నరేష్ గౌడ్ బి వెంకటేష్ గౌడ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పి రవి గౌడ్ తోట, జి వేణు గౌడ్, జి శివగౌడ్, బి పరమేష్ గౌడ్, వి పవన్ గౌడ్, కే సాయి గౌడ్ తదితరులు నియమితులయ్యారు.

# 11 ఎకరాల మద్దలకుంట గోవిందా

### కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడండి : ఆకుల సతీష్







నిజాంపేట్ మేజర్ న్యూస్ : భూ కబ్జాదారులు ఇష్టానుసారంగా అధికారులను ప్రభావితం చేసి చెరువులను, కుంటలను మాయం చేస్తున్నారని, తాయిలాలకు ఆశపడి సంబంధిత అధికారులు భూ కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని, కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడాలని ఆకుల సతీష్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామరం మద్దాలకుంట చెరువు ఇరిగేషన్ నోటిఫికేషన్ ప్రకారం 11.73 ఎకరాలు కానీ,100 కోట్ల విలువ చేసే చెరువును ఇటివల కాలంలో చెరువు మొత్తం రాళ్ళు మట్టితో నిప్పుతూ, కంపౌండ్ వాల్ నిర్మాణ జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని జేపీ నాయకులు ఆకుల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవిన్యూ, హైదరాబాద్ నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారుల చర్యల శూన్యమని, ఒకవైపు చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం, హైడ్రా కూల్చివేతలు చేస్తూ, కేసులు పెడుతున్న అధికారులు, కబ్జాదారులు భయపడడం లేదన్నారు. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ రెవెన్యూ అండ్ నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారులు తక్షణంమే చెరువుల్లో పనులు నిలిపివేసి, కబ్జాదారులపై కేసులు నమోదు చేసి, మద్దెల చెరువు కాపాడాలిబీ డిమాండ్ చేశారు.

# ముజ్రా పార్టీమీద దాడులు నిర్వహించిన సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### 12మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుట్టుచప్పుడు కంపౌండ్ వాల్ స్థలంలో ముజ్రా నిర్వహిస్తున్నట్లు సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 12మందిని అదుపులోకి తీసుకున్నట్లు,ఇందులో నలుగురు ట్రాన్స్‌జెండర్స్ ఉన్నట్లు డి.సి.పి. అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జారీ చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మహ్మద్ జాబ్రీ (25),మహ్మద్ రియాజ్ (23),షేక్ సోహెల్ (19),షానవాజ్ ఖాన్ (23),మహ్మద్ ఇమ్రాన్ (20),మహ్మద్ ఫెరోజ్ (19),సయ్యద్ షా ఫారూఖీ (20),షేఖ్ మహ్మద్ (25),సోహెల్ (28),మహ్మద్ సైఫ్ (27),కరీమా బక్ష్ (27),అబ్దుల్ అమేర్ (28)లుకల్సి ఈనెల 28వ తేది రాత్రి చాంద్రాయణ్‌గుట్ట బండ్లగూడ గౌస్‌నగర్‌లోని కేక్ వ్యూ హిల్స్‌లోని ఓపెన్ కంపౌండ్‌వాల్‌లో రహస్యంగా 12మందికల్సి ముజ్రా డ్యాన్స్‌ను,అతి భారీ శబ్దంతో నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంలో, తమ పోలీసులు బండ్లగూడ పోలీసులతోకల్సి చాకచక్యంగా కంపౌండ్ వాల్‌లో దాడులు నిర్వహించి,12 మందిని అదుపు లోకి తీసుకోవడం జరిగిందని,వారిలో నలుగురు ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారని,వారందని విచారణ నిమిత్తం బండ్లగూడ పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వారివద్దనుంచి అంప్లిఫైర్,లౌడ్ స్పీకర్స్ బాక్సలనుకూడ స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు ఎన్. నవీన్, కె.నర్సింహులు సిబ్బంది,బండ్లగూడ పోలీసులు పాల్గొన్నారు.

### ఏన్నికల సమయంలో బదిలీ చేసిన తహసిల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలి

#### ఎస్.రాములు-రమేష్ పాక



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీ ఏన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహసిల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని,రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ అకాడమినీ ఏర్పాటు చేయాలని తెలంగాణ తహశిల్దార్స్ అసోసియేషన్ (టిజిటిఏ) అధ్యక్ష,కార్యదర్శులు ఎస్. రాములు, రమేష్ పాక,సెక్రెటరి జనరల్ పూల్ సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, ముంతాజ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం శామీర్‌పేట్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డితో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా తహసిల్దార్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన పుడు, టి.జి.టి.ఏ. నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అద్దె వాహనాలను బిల్లులతో పాటు జి.పి.ఎఫ్.,మెడికల్, ఇతర అన్ని రాకల బిల్లులను చెల్లించాలని, ఆకారణంగా తహసిల్దార్లపై క్రిమినల్ కేసులు బనాయిస్తున్నారని వారు గుర్తు చేశారు. కేసులను బనాయించే క్రమంలో కనీసం రెవెన్యూ శాఖ ఉన్నతాధి కారులకు కూడా సమాచారం ఇవ్వడంలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు.

## నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో దసరా కాన్ఫరెన్స్ కమిటీల సమావేశం

#### – ప్రదాన కార్యదర్శి గోవింద్ రాఠి




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కోఠి ఆంధ్ర బ్యాంకులోనిన హస్మత్‌గంజ్‌లో రామాయణ్ మేళా ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి అధ్యక్షతన వివిధ కమిటీల సమావేశం ఆదివారం జరిగింది. ఈ రాజస్థాని ప్రగతి సమాజ్ ఘాట్ స్థాపన కో–ఆర్డినేటర్ రమేష్ చంద్ర వ్యాస్ మాట్లాడుతూ అక్టోబరు 3వ తేది సాయంత్రం 6.00 గంటలకు నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లోని శంకర్‌జీ మెమోరియల్ స్కూల్‌లో ఘాట్ స్థాపన నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సురేఖా సర్దాకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో కో–ఆర్డినేటర్ కళావతి జాము, శకుంతల నవందర్,గిర్దారిలాల్ డాగా,మనోజ్ జైస్వాల్, సుమిత్ రాఠి, రమేష్ నాగ్లా,కమలా రాఠి, శ్యామ నవందర్,సవితా సోని,ఛగన్‌లాల్ లావందర్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ శుభోదయనగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులను అదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంచికట్ల మల్లేష్,ఉపాధ్యక్షులుగా బైరోజు వెంకటచారి,ప్రదాన కార్యదర్శిగా రాళ్ల బండి కృాఎష్ణచారి,సంయుక్త కార్యదర్శిగా బత్తిని పరశురాంగౌడ్,కోశాధికారిగా నరసింహచారి, అర్గనైజింగ్ సెక్రటరీగా రామకృాఎష్ణ, కాలనీ ప్రతినిధులు చెంచురెడ్డి, నంద చారి,బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
30 సెప్టెంబర్ 2024

## వికసిత్ భారత్ కళ సాకారమావ్వాలంటే బీజేపీలో చేరండి : మాజీ ఎమ్ఎల్సి రాంచందర్ రావు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ప్రధాని మోదీ కలలు కన్న వికసిత్ భారత్ కల్ సాకారం కావాలనంటే బీజేపీ లో పెద్దమొత్తం లో సభ్యత్వాన్ని పొందాలని మాజీ ఎమ్ ఎల్ సి రాంచందర్ రావు పిలువునిచ్చారు. ఆదివారం 135, డివిజన్ బీజేపీ అధ్యక్షులు రవికిరణ్ అంథోని ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా, సభత్వ నమోదు కార్యక్రమ పైషిలాకులుగా హాజరై మాట్లాడారు. దేశం లో ఒక్క బీజేపీ తోనే సంక్షేమం, అభివృఎద్ధి, సాంస్కృఎతిక వైభవం కుల మతాలకతీతంగా దేశ ప్రజలు భారతీయ జనతాపార్టీ ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. విశ్వ వ్యాప్తంగా భారత్ ను ప్రథమ స్థానం లో నిలుపాలనే మోడీకలల సాకారం చేసేందుకు అందరూ భాగస్వాములవ్వాళ. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ లోవికసిత్ భారత్ కళ సాకారమావ్వాలంటే బీజేపీ లో చేరండి -మాజీ ఎమ్ ఎల్ సి రాంచందర్ రావు.

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ప్రధాని మోదీ కలలు కన్న వికసిత్ భారత్ కల సాకారం కావాలనంటే బీజేపీ లో పెద్దమొత్తం లో సభ్యత్వాన్ని పొందాలని మాజీ ఎమ్ ఎల్ సి రాంచందర్ రావు పిలువునిచ్చారు. ఆదివారం 135, డివిజన్ బీజేపీ అధ్యక్షులు రవికిరణ్ అంథోని ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా, సభత్వ నమోదు కార్యక్రమ పరిశీలకులుగా హాజరై మాట్లాడారు. దేశం లో ఒక్క బీజేపీ తోనే సంక్షేమం, అభివృఎద్ధి, సాంస్కృఎతిక వైభవం సాధ్యమౌతుందని కుల మతాలకతీతంగా దేశ ప్రజలు భారతీయ జనతాపార్టీ ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. విశ్వ వ్యాప్తంగా భారత్ ను ప్రథమ స్థానం లో నిలుపాలనే మోడీకలల సాకారం చేసేందుకు అందరూ భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, మురళి, మహేందర్ రెడ్డి, సంజయ్, మహిపాల్ రెడ్డి, కిరణ్, శ్రీధర్ రెడ్డి, నిఖిల్, జగన్నాడా రెడ్డి, ఎస్. ఆర్. నాయుడు, సుజాత, శ్యామల, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో హైడ్రా అడుగుపెట్టాలంటే... నన్ను దాటి రావాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

- ఒక్క ఇల్లు కూల్చనివ్వను...
- ధైర్యంగా ఉండండి...
- మీ తరువున నేను పోరాడతా
- బండ చెరువు పరిసర కాలనీ వాసులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా...!



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో హైడ్రా అడుగుపెట్టాలంటే, తనను దాటి రావాలని ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి బండచెరువు పరిసర కాలనీలైన ఈస్ట్ ఆనంద బాగ్ ,వినాయక్ నగర్ ,మౌలాలి డివిజన్ల పరిధిలోని శంకరయ్య కాలనీ, సింహాద్రి నగర్, ఎన్ ఎండీసీ, శివానందనగర్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు పేదలు, ఎమ్మెల్యేను కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. హైడ్రా అధికారులు వచ్చి మా ఇళ్ళను కూల్చి వేస్తారట... సారూ..30 ఏళ్లుగా ఇక్కడ ఇళ్ళు నిర్మించుకుని మున్సిపల్ పర్మిషన్లు పొంది రిజిస్ట్రేషన్లు చేయించుకుని, ఆస్తి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, హైడ్రా పేరుతో తమ ఇళ్ళు కూల్చివేస్తామని బెదిరించడం సరైనదికాదు.. మాకు దిక్కెవరు సారూ...? అంటూ మహిళలు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...మీ తరువున నేను నిలబడి పోరాటం చేస్తా.అవసరమైతే సుప్రీం కోర్ట్ కు వెళతా. ఒక్క ఇల్లు కూడా కూలనివ్వ నని భరోసానిచ్చారు.మీరంతా ధైర్యంగా ఉండాలి. నేను మీకు అండగా ఉంటా.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది...మీకు న్యాయం జరిగేంత వరకూ మీతోనే ఉంటా. మీ కోసం నా స్వంత డబ్బులు ఖర్చు పెట్టి కోర్ట్ లో న్యాయం కోసం పోరాడతా అని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, భాగ్యానంద్, అమీనుద్దీన్, మహ్మద్ ఉస్మాన్, ఇబ్రహీం,ఉప్రశీ తదితరులు పాల్గొన్నారు

## సీతాఫలమండిలో ఆగని అక్రమ నిర్మాణాలు, ఫిర్యాదులు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి, వారాసిగూడా పరిధిలో ఎక్కడచూసినా అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. పరిమితులు మించిన నిర్మాణాలు పైన పేపర్లలో ఎన్నిసార్లు కథనాలు వచ్చినా అధికారులు మాత్రం ఏమీ చేయలేక గాలికి వదిలేస్తున్నారు. ఒకపక్క స్థానిక నాయకుల బెదిరింపులు మరోపక్క కొంచం నిర్లక్ష్యం అని కూడా చెప్పవచ్చు. నామాలగుండు నుండి చిలకలగూడా వెళ్లే దారి పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తే ఎప్పుడు అదే పరిమితులు లేని, నిర్మాణపై అధికంగా ఒక ఫ్లోర్ వేసి టౌన్ ప్లానింగ్ అధికారులకే సవాలు విసురుతున్నా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు, యిప్పటికైనా స్పందించి వెంటనే ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సాయినగర్ లో గల సాయిబాబాదేవాలయంలో శ్రీ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ...దేవ శిల్పి, చేతి వృత్తుల అధినేత విశ్వకర్మ భగవాన్ గురించి భవిషత్తరాలకు తెలుపడం, సంప్రదాయాలను తెలియ చేయడం మన కర్తవ్యమని అన్నారు. లోక కల్యాణర్ధం ఈ కార్యక్రమం నిర్వహించ టం గొప్ప విషయమన్నారు. తదుపరి కార్పొరేటర్, అందరితో కలిసి సహపంక్తి భోజనం చేసి స్వామి వారి దివ్యప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భూపతి చారీ, మల్లేష్, దయానంద్, ప్రవీణ్, విజయ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నేడు రైతుదీక్ష

### – రైతులు, పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలి
### –కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో రైతులందరికీ రూ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడానికి బీజేపీ ఆధ్వర్యంలో సోమ వారం నాడు నిర్వహించబోయే రైతుదీక్షకు బీజేపీ నాయకులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పిలువు నిచ్చారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద సోమవారం ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు జరిగే ఈ ధర్నాలో రైతులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులందరూ పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రైతులకు రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు పెట్టిన రేవంత్ రెడ్డి మాటమార్చారని ఆమె తెలిపారు. రైతులు అందరికీ ఇస్తామని హామీనిచ్చి , కుటుంబ మొత్తానికి రూ 2 లక్షల రుణమాఫీ చేశామంటూ రైతుల నెత్తిన టోపి పెట్టి వారిని మోసం చేశారని ఆమె విమర్శించారు. గత ఏడాది వేసంగి పంటకు, ఈ ఏడాది వానకాలం పంటకు రైతుభరోసా ఇవ్వకుండా రైతులకు ఇచ్చిన హామీలన్నీ నీటిపై రాతలుగా మార్చేశారని ఆవేదన వెలిబుచ్చారు. తెలంగాణ రైతులకు భరోసా కల్పించేందుకే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రైతుదీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ఈ నిరసన కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కార్పొరేటర్ సునీత శేఖర్ద యాదవ్ కోరారు.

## ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం...




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ వంతు కృషిగా మేడిసూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని దీనదయాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశం గౌడ్, ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సురభి రమేష్ రావు లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ 1వ, ఫేస్ కమిటీ హాల్లో, దీనదయాల్ లలో మేడిసూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు బిపి , షుగర్, హెచ్ బి, హిమోగ్లోబిన్, విటల్స్, డాక్టర్ల సమక్షంలో చూశారు. డాక్టర్లు రక్త పరీక్షలు, మందుల మీద 25% డిస్కౌంట్ కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్, సురభి రమేష్ రావు మాట్లాడుతూ మేడిసూర్ హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందించారు. ప్రజలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో దీనదయాల్ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, కుమార చారి, రఘు, నాయకులు అల్లూరి సీత రామరాజు, అరుణ్ కుమార్, అంజన్ కుమార్, డాక్టర్స్ బృందం ఎం.ధనుంజయ, యు. సునీత, పి. సుమారెడ్డి, కే.సింధుజ, లక్ష్మి నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా అవార్డు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టీవీ జర్నలిస్ట్, యాంకర్, నిన్ను చూస్తూ అనే సినిమాలో హీరోయిన్‌గా నటించిన హేమలతారెడ్డిని గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు వరించింది. మలేషియాలో జరిగిన మిసెస్ ఇండియా 2024 కార్యక్రమంలో మిసెస్ ఇండియా%-%2024 అవార్డు దక్కించుకోవడంతోపాటు బెస్ట్ టాలెంట్ అండ్ ఫొటోజెనిక్ విభాగంలో కూడా ఆమె అవార్డును గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ అవార్డు తనకు రావడం ఎంతో ఆనందంగా ఉందని సాధారణంగా గ్లామర్ ఇండస్ట్రీలో ఫ్యాషన్‌షోలలో తెలుగువారు తక్కువగా పాల్గొంటారని ఈ అవార్డు రావడంతో తనలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందని భవిష్యత్‌లో మరిన్ని వేదికలపై తాను అవార్డులు గెలుచుకుంటానని అన్నారు.

## దుర్గా మాతా మండపాల నిర్వాహకులతో
# ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏసిపి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని,డి.జె. అండ్ లైటింగ్ దుకాణాల యాజమాన్యాలు,దుర్గామాత మండపాల నిర్వాహకులతో ఆదివారం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కార్యాలయంలో ఏ.సి.పి. అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఏ.సి.పి. మాట్లాడుతూ దుర్గామాత మండపాలవద్ద,నిమజ్జనంలో డి.జె.ల వాడకంమీద పూర్తిగా నిషేధం విధించి అమలు చేయనున్నట్లు, అందుకు డి.జె.ల,లైటింగ్ యాజమాన్యాలు, దుర్గా మాత మండపాల నిర్వాహకులందరు, డి.జె.లకు దూరంగా ఉండేందుకు ముందుకువచ్చి,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించి, డి.జె.ల సంస్కృతికి దూరంగా ఉండి,భక్తివాతావరణానికి అధిక ప్రాధాన్యతను కల్పించే దిశగా మండపాల నిర్వాహకులు తమవంతు సహకరించాలన్నారు. దుర్గామాత నిమజ్జనం ఉత్సవాలుకూడ ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# శరీరాన్ని నడిపించే ఇంజిన్ 'హృదయం'

- ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్
- ఇందిరా పార్క్‌లో వరల్డ్ హార్ట్ డే వాక్
- ఈ వాక్ కు వెయ్యి మంది హాజరు






హైదరాబాద్, సెప్టెంబర్ 29, 2024: శరీరాన్ని నడిపించే ఇంజిన్ 'హృాదయం' అని ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్తెలిపారు.ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) తెలంగాణ రాష్ట్ర చాప్టర్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని ఇందిరా పార్క్‌లో ఆదివారం వరల్డ్ హార్ట్ డే వాక్ నిర్వహించారు. ఈ వాక్ ను ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్, గౌరవ కార్యదర్శి డాక్టర్ కృాఎష్ణ మోహన్ లాలుకోట జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ లో కార్డియాలజిస్టులు, వెయ్యి మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రక్తాన్ని పంప్ చేస్తుందన్నారు. కణజాలం,అవయవాలకు ఆక్సిజన్, పోషకాలను అందిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన గుండె లేకుండా శరీరం సరైన రీతిలో పని చేయదన్నారు. హృాఎదయ సంబంధ వ్యాధులు గుండె, రక్త నాళాలను ప్రభావితం చేసే అనేక రకాల పరిస్థితులు కలిగి ఉంటాయన్నారు. ఇది హృాఎదయ కండరానికి రక్తాన్ని సరఫరా చేసే కొరోనరీ ధమనులలో ఫలకం ఏర్పడటం వల్ల సంభవించే కరోనరీ ఆర్టరీ వ్యాధి (సీఏడీ)గా వర్గీకరించబడిందని తెలిపారు. ఇది గుండె నొప్పి, గుండెపోటు, గుండె వైఫల్యానికి దారితీస్తుందని చెప్పారు. గుండె భాగానికి రక్తం సరఫరాలో అంతరాయం కలిగినా, తగ్గిపోయినా గుండెపోటు వస్తుందన్నారు. గుండె కణజాలం ఆక్సిజన్, పోషకాలను పొందకుండా నిరోధించడం,శరీర అవసరాలను తీర్చడానికి తగినంత రక్తాన్ని పంప్ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇది గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె కండరాలతో సహా వివిధ పరిస్థితుల వల్ల సంభవించవచ్చని చెప్పారు. క్యాన్సర్, హెచ్ఐవీ, మలేరియాతో ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ప్రపంచంలో ఈ మరణాలకు హృాఎదయ సంబంధ వ్యాధులు ప్రధాన కారణమన్నారు. ఇది అవగాహన, నివారణ చర్యల ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. గుండె ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ఈ ఈవెంట్ ్నిర్వహిస్తున్నామని చెప్పారు. హృాఎదయం పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేయడానికి ఈ రోజును వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా మేజర్ జనరల్ ఆర్ఎస్ యాదవ్ (రిటైర్డ్) మాట్లాడుతూ మా వృాఎత్తిలో క్రమశిక్షణ ఉంటుంద న్నారు. గుండె జబ్బులకు దారి తీసే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సమతుల్య ఆహారం, వ్యాయామంతో అధిగమించవచ్చన్నారు. స్నేహభావం ఒత్తిడిని తగ్గిస్తుందని చెప్పారు. గుండె జబ్బులను నిరోధించడానికి ఏం చేయాలో తెలుసని, కానీ అమలు చేయడంలో అలక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమన్నారు. అలవాట్లను ఆరోగ్యకరంగా మార్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పీసీ రాథ్ మాట్లాడుతూ ప్రపంచ హృాఎదయ దినోత్సవం ఉద్దేశం ఏమిటంటే.. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారం, వ్యాయామంపై అవగాహన కల్పించడం లక్ష్యమన్నారు. ధూమపానం, మద్యపానం విడనాడాలన్నారు. ఈ సంవత్సరం థీమ్ 'యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్'అన్నారు. గుండె జబ్బుల ప్రారంభ లక్షణాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించాలని కోరారు.




## ఘనంగా ప్రారంభమైన
## హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు




చార్మినార్, మేజర్ న్యూస్: హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు మహోత్సవం ఆదివారంనాడు ప్రారంభమైంది. శనివారంనాడు గంథంతో ప్రారంభమైన ఈ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనట్లు దర్గా ముత్తవలిలు జానషిన్ మహమ్మద్ హాపీజుల్లా షరీఫ్ ఖాద్రీ, నాయబ్ జానషిన్ మహమ్మద్ సమీవుల్లా షరీఫ్ ఖాద్రీ తెలిపారు. జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని దర్గా ప్రాంతంలో ఈ ఉర్సు మహోత్సవం ప్రారంభమైంది. ఆదివారంనాడు దర్గా ఉర్సు యొక్క చీరాగ్ కార్యక్రమం జరుగుతుంది. జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని ప్రాంతంలోని దర్గాలో హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి, హజ్రత్ సయ్యద్ జమాలుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి కోలువైవున్నారు. వీరిలో ఒకరైన హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు జరుగుతోందని ముత్తవలిలు వెల్లడించారు. ఈ ఉర్సులో గంథంను మిస్రీగంజ్ లోని హజ్రత్ సూఫీ షా మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ రాజ్ రహ్మతుల్లాహి దర్గా నుంచి శనివారంనాడు మగ్రిబ్ నమాజ్ అనంతరం బయలుదేరి జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని దర్గాకు చేరుకోగా ఆదివారంనాడు ఇషా నమాజు తరువాత ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో స్వామి వారి భక్తులు, ప్రముఖులు పెద్ద ఎత్తున్న హాజరయ్యారు.

## అక్టోబర్ 3నుండి 12 వరకు
## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ చెన్న మల్లికార్జున స్వామి దేవస్థానం లో శరన్నవరాత్రి ఉత్సవాలు



చార్మినార్, మేజర్ న్యూస్:చంద్రాయణగుట్ట శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ చెన్న మల్లికార్జున స్వామి దేవస్థానం లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 3నుండి 12 వరకు అత్యంత వైభంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం శ్రీ భ్రమరాంబ దేవి యొక్క వునః ప్రతిష్ట చేసి 12 సం.లు పూర్తి అయిన సందర్భంగా అమ్మవారికి సహస్ర చండీ యాగ పూర్వక వుష్కర కుంభాభిషేక మహోత్సవం నిర్వహించడానికై దైవ సంకల్పం చేయడమైనదని ఉత్సవ నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఉత్సవాలను నిర్వహించడానికి తిరుపతి నుండి సుమారు 35 మంది శైవాగమ పండితులు రానున్నారు. ఉత్సవాలలో భాగంగా బ్రహ్మసూత్ర శివలింగం, గురు దక్షిణామూర్తి, కాలభైరవ స్వామి వారి ప్రతిష్టా కార్యక్రమాలు ధ్వజస్తంభ ప్రోక్షణ, సహస్ర కలశాలతో కుంభాభిషేకం, శిఖర కలశ ప్రతిష్టా వంటి కార్యక్రమాలు ఉన్నవి. ధర్మసంరక్షనార్థం లోక కళ్యాణార్థం నిర్వహించే ఇట్టి మహత్తర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృాపకు పాత్రులు కాగలరు అని నిర్వాహకులు కోరారు.

# మదురం



శ్యామ గాయత్రి సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో సందడి నెలకొంది. సంస్థ యువ గాయనీ గాయకుల పాటలు మధురంగా సాగాయి.
:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




★ బాల్యంలోనే వునాది పడాలి ★ సినీ నటి మానసా చౌదరి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, దానికి బాల్యంలోనే పటిష్టమైన వునాది పడాలని సినీ నటి మానసా చౌదరి తెలిపారు. బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ (బీబీజీ) ఆధ్వర్యంలో బంగారు తల్లి 467వ టాలెంట్ ఫ్యాక్టరీ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా సాధికారతకు బీబీజీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ సహకారంతో బాలికలు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ బాలికా సాధికారతకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. విద్య, కళల ద్వారా మహిళల సామాజిక వురోగతిలో ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. బాలికా సాధికారతకు నిరంతరం శ్రమిస్తున్న బృఎందానికి అభినందనలు తెలిపారు. 2040 నాటికి రెండు మిలియన్ల మంది బాలికలకు సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీ శ్రీనివాస్ రావు, కస్తూరి ఉష, నీరజ అంకపల్లి మానసా చౌదరి సమక్షంలో రూ.ముప్పై వేల చెక్కును బంగారు తల్లికి అందజేశారు.

# దళితులను హైందవ మతం నుండి దూరం చేసే కుట్ర జరుగుతుంది

**- తిరుపతి లడ్డు కల్తీపై సిబిఐ విచారణ జరిపించాలి - మాదిగ హిందూ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డా. టిఎన్ వంశీ తిలక్ డిమాండ్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుపతి లడ్డు కల్తీపై సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని మాదిగ హిందూ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ టీఎన్. వంశీ తిలక్ అన్నారు. తిరుపతి లడ్డు పై వస్తున్న వార్తలు విని మాదిగల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. తమను హైందవ మతం నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి విలేకరులతో ఆయన మాట్లాడారు. తాము జాంబవంతుల వారసులమని పేర్కొన్నారు. వైఎస్ జగన్ తిరుమల శ్రీవారి మీద నమ్మకం ఉంటే డిక్లరేషన్ లో సంతకం చేసి దర్శించుకోవాలన్నారు. ఈ విషయంలో అనవసరంగా దళితులను లాగుతున్నారని ఆయన ఆరోపించారు. జాతీయ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కొలనుపాక లో జాంబవంతుడిని విగ్రహాలను రజకులు ధ్వంసం చేశారని డా.టీఎన్ తిలక్ ఆరోపించారు. ఈ



కార్యక్రమంలో మాదిగ హిందూ హక్కుల పోరాట సమితి నాయకులు చిన్న వీరయ్య, నవీన్ కుమార్, గోనె సత్యనారాయణ, ప్రకాష్, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూమ్స్ ఇచ్చారు... కానీ మంచినీళ్లు లేవు..?

★మీర్పేట్ 29వ డివిజన్లో డబల్ బెడ్రూమ్స్ ప్రజల ఆవేదన ★కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు తీరుస్తుంది... సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 29): ఇంద్రమ్మ పేరుతో కట్టిచ్చిన డబల్ బెడ్రూమ్స్ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చారు, కానీ ఆ డబల్ బెడ్రూమ్స్ ఇండ్లకు మంచినీళ్లు సదుపాయం ఇవ్వడం మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పర్యవేక్షించి ప్రజల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్లో డబల్ బెడ్రూమ్స్ దాదాపు 80 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నా ఇప్పటివరకు మంచినీటి సదుపాయం లేక ఆ కుటుంబాలు విలవిలా లాడుతున్నా విషయం తెలుసుకొన ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సామిడి గోపాల్ రెడ్డి పర్యవేక్షించి ప్రజలందరికీ సమస్య చాలా తీవ్రంగా ఉందని ఈ విషయాన్ని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కీచ్చన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంటనే మీ సమస్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్స్ ధరావత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రెటరీ సామిడి చరణ్ రెడ్డి,జతావత్ సోనా, రమావత్ రవిశంకర్,హతిరం,దేవదాసు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ

షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 29 ) :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ షాబాద్ కేంద్రంలో నగర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ అని సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త నిస్వార్థంగా సమాజం కోసం పనిచేస్తూ, విద్యారంగ సమస్యల పట్ల అనేక ఉద్యమాలు చేస్తూ, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ, సమాజ హితం కోసం దేశ హితం కోసం పనిచేసే సంస్థ ఏబీవీపీ అని సంస్థలో ఎవరికైనా ఒకే స్థానం



ఉంటుందని, ప్రతి ఒక్కరూ సమాజం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ చందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సహాయం..



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు టీం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎస్ ఆర్ డి జెలి స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేమూరి రాధా రాణి (పిల్లలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం సేకరించిన నిధులు) ఆర్థిక సహకారంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల వల్ల విజయవాడలోని సింగ్ నగర్ రాజీవ్ నగర్ వివిధ ప్రాంతాలలో ఉన్నముంపు బారిన పడ్డ కుటుంబాలకు ఆహార పొట్లాలు నిత్యవసర వస్తువులు కూరగాయలు చిన్నపిల్లలకు ఆహార పదార్థాలు వృద్ధులకు దుప్పట్లు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా కవి కోకిల పద్మభూషణ్ గుర్రంజాషువా చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సిటీ స్మాల్ కాజెస్ కోర్టు అంజనీ కుమారి బాధితులకు అందజేసి మాట్లాడుతూ వరదలలో సర్వం పోగొట్టుకున్న బాదిత కుటుంబాలకు చేస్తున్నసేవా కార్యక్రమాలు అభినందనీయమని ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందచేసిన ఎస్ఆర్ డిజె స్కూల్ యాజమాన్యానికి వాటిని అందజేయడంలో ముఖ్య భూమిక పోషించిన హెల్ఫ్పౌండేషన్(సత్తనపల్లి) ఎస్ ఆర్ డి జె స్కూల్ ప్రిన్సిపల్ రాధా రాణి వారికి అభినందనీయమని మనతో ఏ బంధం లేని వారికి సహాయం చేసినప్పుడే నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుందని కరోనా వరదల లాంటి క్లిష్ట పరిస్థితిలలో ఎంతోమంది మానవతా దృక్పథంతో సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలుపుతూ, ఇలాంటి ఆపద సమయాలలో విద్యార్థులు చిన్నారులు ఎంతోమంది ముందుకు వచ్చి వివిధ రకాలుగా వీరిని ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్ గుంటూరు మంజు తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. పీఎస్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ఈ నెల 20వ తేదిన హఠత్మరణం పొందిన సాయికుమార్ కుటంబానికి బోరబండ పోలీసులు ఆసరాగా నిలిచారు. ఈ మేరకు సిబ్బంది ద్వార సేకరించిన ఒక లక్ష ఒక వెయ్యి రూపాయల విలువ గల డీడీని ఆదివారం ఎస్హెచ్ఓ వీర శేఖర్ చేతుల మీదుగా సాయి కుమార్ కటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్సైలు సర్ధార్ జమాల్, మనోజ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

షాద్నగర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 29) : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి రాయకల్ టోల్ప్లాజా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన గోపాస్ శ్రీను(36) హైదరాబాద్లో సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా రెండు రోజుల క్రితం తన సోదరుడు రవికి కొడుకు పుట్టాడని తెలిస్తే చూసి రావడానికి సొంత గ్రామానికి వెళ్ళాడు. శనివారం హైదరాబాద్కు తన ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయానం అయిన శ్రీను చీకటి పడడంతో షాద్నగర్ పమీపంలోని రాయికల్ టోల్వద్దకు రాగానే కాసేపు విశ్రాంతి తీసుకుని వెళ్ధిమనుకున్నాడు. టోల్ప్లాజా వద్ద రోడ్డు ప్రక్కనే తన వహనాన్ని నిలిపి అక్కడే నిద్రించాడు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వాహనం నిద్రిస్తున్న శ్రీనును ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం టోల్ప్లాజా సిబ్బంది శ్రీను మృతు దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ రాంచెంద్రయ్య వివరాలు సేకరించి మృతుడు సోదరుడు రవి పిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.